UNIVERSAL LIBRARY

OU_204581

UNIVERSAL LIBRARY

# Osmania University Library

Call No T81.6 V45H    Accession No T3617

Author వెంకట సుబ్బారావు

Title హంపీక్షేత్రము

**This book should be returned on or before the date last marked below**

# హంపీ క్షేత్రము



కొ. వెం. సు

గ్రంథకర్తలు:

కొడాలి వెంకటసుబ్బారావు, బి. ఏ.,

కామరాజుగడ్డ శివయోగానంద రావు.

# A WORD OF GRATITUDE.

The Next day after the demise of Mr. Subba Rao, knowing that his bereaved child and wife are left with nothing to depend upon, the staff of our College (A. C. College, Guntur) seriously began to plan to provide some thing for the family. They had got a drama enacted by the Natya Sabha, Tenali, their famous Prataparudriyamu, to whom we are very grateful and the proceeds, an amount of Rs, 400 was placed in the bank later on to be shifted to the name of the boy and the staff did not sleep till they raised this amount to get his, this book printed. The promptness with which they donated and paid shows their excessive love towards the departed man and that shows how capable and popular he was. The zeal Dr. Strock and Dr. Sipes evince in every matter that concerns Mr. Subba Rao is something of a celestial nature. I give below the names of the gentlemen who subscribed for the book and remain grateful for life to them.

Viswanatha Satyanarayana.

సర్వస్వామ్యములు కొడాలి వెంకట దుర్గా నాగేశ్వరరావువి.

*For copies apply to :—*

BANDA SATYANARAYANA GARU,

Vani Mart,

BEZWADA

వెల రు. 1—4—0.

—: ముద్రాపకులు :—

శ్రీకృష్ణా ప్రింటింగు వర్క్సు, బెజవాడ.

# హెచ్చరిక.

నా లిఖితపూర్వకమైన అనుమతి లేనిదే యిందులోని, భాగములు గాని పద్యములుగాని, ఎందులోను ఉపయోగింప గూడదు. అట్లొనర్చినవారు నా నష్టమునకు భాద్యులగుదురు.

(Sd.) కొ॥ వెం॥ దు॥ నాగేశ్వరరావు.

# కృతజ్ఞత.

---

యీ ద్వితీయముద్రణమును ఉచితముగా అచ్చొత్తించిన వెంకట్రామా అండుకో., వెంకట్రామ పవరుప్రెస్ ప్రొప్రయిటర్లగు శ్రీ యీదర వెంకటరావు పంతులుగారికి నే నెంతయు కృతజ్ఞుడను.

(Sd.) కొ॥ వెం॥ దుర్గానాగేశ్వరరావు.

# ప్రవేశము

ప్రతిభావ్యుత్పత్తులలో ప్రతిభ గరీయసి. దేశమంతయు హూణవిద్యా వ్యాసంగి యగుటచేత తెనుగుకవితకు వలసిన వ్యుత్పత్తి నూటికి తొంబది పాళ్ళు ఆంధ్రసంస్కృతభాషాశ్రిత యగుటచేత నేటికాలపు ప్రతిభాశాలురగు కవులకు వ్యుత్పత్తిలోపము కనబడుచున్నది. కాని వారి ప్రతిభ యాలోపించిన వ్యుత్పత్తిని కప్పివేయునంత యుత్కృష్టమైనది. అట్టి నేటి కాలపు తెలుగుకవులు ముగ్గురునలుగురలో కొడాలి సుబ్బారావుగారొకరు. వచ్చిన కవిత్వము పూర్వజన్మమునుండి; వచ్చిన భాష ఏటి కెదురీది నేర్చినది.

ప్రతిభకు గరీయస్త్వము లాక్షణికు లొప్పుకొనిరి కాని పండితులు ఒప్పుకొనినట్లు తోచదు. వ్యుత్పత్తిశూన్యుడైన కవి ఎంత ప్రతిభాశాలి యైనను పండితులు చప్పరింతురు. పండితుడైన కవి ప్రతిభ ఎంత తక్కువవాడైనను అతనికి బ్రహ్మరథము పట్టుదురు. ఈ పండితులకు ఇంగ్లీషుభాష నేర్చిన రసజ్ఞులు ఎదురుపోటీ. వారు మెచ్చనిది వీరు మెత్తురు, వారు మెచ్చినది వీరు మెచ్చరు, ఇద్దరను కలిపి ఒక పుంతను తోలువాడు చక్కని ప్రతిభాశాలియై భాషాపాటవముకూడ కలవాడై యుండవలెను. అట్టివారిలో కొడాలి సుబ్బారావుగారొకరు.

కావ్యమునకు రీతి యాత్మయనినారు కొందరు. పూర్వాంధ్రకవులలో రీతి యలవడని కవితకలవారు లేరు. నేటికాలమున చాలమంది యున్నారు సుబ్బారావుగారి కవితకు రీతి యున్నది. అది వైదర్భి. కంకంటి పాపరాజు రీతి. అందుకని అతని కావ్యము తక్కువ రకములోనిది కాదు.

బ్రతికి బట్టకట్టినచో సరస్వతీదేవిచేత పట్టుసెల్లాలు కట్టించెడివాడీ కవి. కావ్యగుణములు మహాకవిలక్షణములు. అవి సర్వము బీజప్రాయ

ముగ నీచిన్ని కావ్యమందే యున్నవి. అతనికి ప్రౌఢనిర్భయవయఃపరిపాకమే వచ్చునంత ఆయుస్సు కల్గినచో అతఁడు 'తెలుగుకావ్యసరస్వతి నూపురంబు మ్రోయుదినములు' మనకు చూపించెడివాడు.

ఈయన, సుప్రసిద్ధులు, ఆంధ్రపత్రికలో సహాయసంపాదకులు, కష్టజీవి, పైకుబుకని గంభీరుడు, శ్రీ కొడాలి శివరామకృష్ణరావు గారికి పెద్ద కుమారుడు. నేలంటు, పుట్టినయూరు దక్షిణకాశి, పెదకళ్లేపల్లిలో వదలించుకొని చెన్నపురి, రాజమహేంద్రవరము, బందరులలో చదివి బి. యే. పట్టభద్రుడైనాడు. అతని యభిమానవిషయము చరిత్ర. అతని మేనమామ కామరాజుగడ్డ శివయోగానందరావుగారును ఇతడును కలిసి జంటగా కవనము వ్రాయ జొచ్చిరి. తొలినాళ్లలో మేనమామ ఎక్కువవాడు. గడచినకొలది మేనల్లుడు మితిమీరినాడు. ఈసంగతి ఆ మేనమామకు ఎంతప్రియమో ఇప్పటి అతని మృతివలని ఆయనభరింపరానిదుఃఖము చెప్పుచున్నది.

ఈజంటకవనము మాగురునాథులు తిరుపతివేంకటేశ్వరులకే చెల్లినది. తక్కిన వారికి శోభలేదు. సుబ్బారావుతో చాలసార్లు చెప్పితిని. పుస్తకమంతయు నీవు వ్రాసితివి. మీమామపేరుకూడ ఏలనని. అతనికి నీమాటపట్టలేదు. శివయోగానందరావుగారు నాకు మిత్రుడు. ఇది ఆయన యెడల దుర్భావముకాదు. ఆయన మా తమ్మునకు సహాధ్యాయి. నేనే మా కొడాలి ఆంజనేయులుతో కవితలో విడివడితిని. అతని త్రోవవేరు నాత్రోవవేరుగానున్నది గనుక. లోకములో ఏఇద్దరి కవితామార్గములును అచ్చముగా కలియవు. కలియవలసినచో ఒకరికవిత్వమునుండి కొంత, మరియొకని కవిత్వమునుండి ఇంకొక కొంత బహుశః గుణమైన దానిని కాదని సమాధానము పరచుకొనియో అందొకడు, రెండవవాని బుద్ధిపై వ్యక్తిగతముగా నధికారము సంపాదించియో వెలికిత్రోసి తమ కవితాపద్ధతులు కలియునట్లు

చేసికొనవలయును. ఇది లోకమునకు నష్టము. కొంత వారికిని నష్టము. (దీని కపవాద ఒక్క మాగురువులే.)

తరువాత నితడు హైస్కూళ్లలో మేష్టరుచేయుట క్షుద్రమైనదిగాం దోచి కాలము వీలుగానున్నదిగనుక తెలుగు గ్రాడ్యుయేటులకు పిడికెడు బిచ్చము దొరికెడు రోజులుగనుక బి. యే తెలుగునకు కూర్చుండెను. కూర్చుండుటే ఆలస్యము. ఉత్తీర్ణుడాయెను. ఉదారుడు స్త్రీసుదొర ఇతని చిన్ననాటి అల్లరి ఎరిగినవాడు, కాలేజీలో ఉద్యోగముతో ముద్దుపెట్టుకొనెను ఇత డిచ్చట సమర్థుడైన ఆంధ్రోపన్యాసకుడుగానై దొరచంక కెక్కెను. కాని దైవమునకు కన్నెర్రయైనది. నాదుఃఖము ద్విగుణీకృతమగుగీత వ్రాసియున్నది. అతడు పరలోక గతుడయ్యెను.

పూర్వకాలపు కవులకు నేటి కాలపు కవులకు చాల భేదము కలదు. పూర్వులు మాతృభాష నేర్చిరి. మాతృభాషలో కవిత చెప్పిరి. రాజాశ్రయముండెడిది. దేశము గౌరవించెడిది. వారిమాట చెల్లెడిది. ఇప్పుడు ఇందేవియు లేవు. ఇట్టి స్థితులలో తెలుగుకవి బయలుదేరినా ఇతడు ప్రోదికట్టి పెంచిన మొక్క కాడు. ఉద్గమనశక్తి ప్రౌఢమై భూమి పెగుల్చుకొని బయటపడు మొలకవంటివాడు. అట్లు బయటపడుటకు కవికి అనంతమైన ప్రతిభయుండవలెను. ఆ ప్రతిభ యీ చిన్నిపొత్తమునందు సర్వాంకషముగానున్నది. అది యెట్లున్నదో కొంచెము పరామృశింతును.

కవికి నిజముగా అతడు కవియే యైనచో భావమునం దెంత గౌరవముండునో శబ్దమునందు కూడ నంత గౌరవ ముండును. వీని రెంటికి అవినాభావస్థితి. అందుకనియే 'వాగర్థావివ సంపృక్తౌ' అన్నాడు ప్రభువు. కవి కావ్యాంగములను వేనిని నిరసించడు. అల్పమో అధికమో, గుణాలంకారములను వలసినచోట సంగ్రహించనే సంగ్రహించును. మహాకవి శబ్దాలంకారములను ఎప్పుడోకాని ముట్టడు. ముట్టినచో నది సానతీరిన రాయి.

'వైరి
కంఠములు వైరికాంతల కంఠతలములు
కృత్తములుగా గణించి పొంగిరట ప్రజలు'

(పుట 35)

'యామున శ్రీతనున్
తనకుంజమ్ముల దాచిపెట్టుకొను ధూర్తత్వంబు శంసించెదన్.'

(పుట 76)

ఈశబ్దాలంకారములు వానియంతటనవి వచ్చినవే. అందుకనియే వానికంత శోభ. ఈశబ్ధాలంకారములవలన నెంత యర్థపుష్టి జరుగుచున్నదో.

ఇక అర్థాలంకారములు. తాను వ్రాయుచున్న వస్తువునకు అప్పుడు తాను పొందిన యావేశమునకు క్రియాలంకారమునకుఁగల అమిత సన్నిహితత్వము కవికి తెలియకుండగనే ఆయలంకారముగా ప్రతిభాసించినది. 3 వ పుటలో 2 వ పద్యము, 12 లో 2 వ పద్యము, 13 లో మొదటిది. ఇచ్చట గల క్రియాలంకారములు కవి ఆవేశమునుండి ఎంత సహజోద్గమములో రసజ్ఞు డూహించుకొనునది

'శరదాగమంబు రాయల
హరిహస్తిభటాగమంబు నైక్యముగా'

ఇది సహోక్తి. శరత్కాలమువచ్చినగాని సైన్యములు నడువవు. ఈ అర్థము అలంకారాంతర్గతమై పోనయిది. అలంకారముల యౌచిత్యమిది. ఇది మహాకవులదే సొత్తు.

శయ్యాపాకాదులు కావ్యగుణములు లక్షణగ్రంధములు లెక్కపెట్టి చెప్పినను ప్రతిభాశాలియైన కవికే అవి సమకూడివచ్చును. తదితరునకు రావు వెనుకటి కొకపండితు డన్నట్లు, భాషలో కొన్ని మధుర మైన శబ్దములుకలవు

అవి కవియై పుట్టినవానికే తెలియును. తక్కినవారికి భాషల్లోని వానిస్థితి గోచరించదు.

'మందర మహీధరాధర మథ్యమాన
దుగ్ధపాథోధిలహరి కోద్భూతమైన'

'వాగర్థంబులలో, ప్రమాణములలో, వాదంబులో నూత్రచ
ర్చాగాంభీర్యములో కవిత్వ మధుధారావేగ విభ్రాంతిలో
బాగోయీ కవిరాజా!'

తాండవా

హుంకార స్థిరచంద్రమశ్శకల శైత్యప్రాప్త శాంతత్వమై'

ఇవి అతని సంస్కృతపుపోకడల కుదాహరణములు. తెలుగుల్లు చాల కలవు. పంపాసరస్సు కొండచరియలయందు వ్రేలు మేఘప్రవాహాల నేలుకొనునట. ఎట్లు. నిగనిగలాడు సోయగము నాదేకానినీలిమబ్బులకురా నేరద నుచు ఇది 3 వ పుటలోని 2వ పద్యము. తెలుగునుడికారములోని ఒకరొయ్యారము ఆ భావమునం దున్నది. ఆనుడికారపు సొంపెట్టిదనగా, ఈరీతినను చున్న పంపకు దుర్విదగ్ధత కట్టిపెట్టదు. ఆసరస్సును మనకు మరియును ప్రియురాలినిగా చేయును. ఇట్టి వనేకములు.

నేటి ఆంధ్రకవికి ఆంధ్రాభిమానము వెన్నతోపెట్టిన విద్య. నూత్న కవిత్వమునకు ఇది యొక లక్షణము. ఈ కవిఆంధ్రాభిమానమునకు కావ్య మంతయు నద్దమే. అందు కొన్ని ఘట్టములు మరీ మణిప్రతిబింబములు.

'వేయికి చాలుపో తెలుగు వీరు డొకండు'

దేశము స్వతంత్రమే యైనచో నీ కవి ఇటు తిక్కనవలె కవిత్వము వ్రాసి అటు ఖడ్గతిక్కనవలె శత్రుల జెండాడెడివాడు. అతని పౌరుషము శౌర్యము, బలము, అతని పరిచితు లందరెరిగినవే. వానిని గురించి కథ లున్నవి. అవి అప్రస్తుతము.

పాతికేండ్లలోఁపున ఆంధ్రాభిమానము కవితారూపమున ప్రజ్వరిల్లఁ జేసిన కవులలో అగ్రగణ్యులు శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు ఈ కవి కొన్నిచోట్ల ఆ స్థాయిలో ఆయన నందుకున్నాడు.

'గాతమీగర్భపంకం బెండ బెట్టిన చాళుక్యశౌర్య వర్చస్సువెలుగు
పుట 66, 75 చూడుడు.

ఈ పద్యమునందు రాయప్రోలు వారి అచ్చు గుద్దుకున్నది.

ఇతడు కొన్నికొన్నిచోట్ల అనేక విధములైన గొప్పపోకడలు పోవును

'నిలిచినన్నాళ్లు నాకతీరు వెలిగినదియు
వెలిగినన్నాళ్లు మిఱుమిట్లు గొలిపినదియు'

'అల నందాన్వయ మగ్గిలో పొగిలి నీకైపోవ నందుండి మౌ
ర్యులసామ్రాజ్యము బైటపడ్డయది విప్రుండొక్కఁడా నాశసం
స్తులకుఁ హేతువు నీవా..................................'

'తెల్గురా
జ్యరమను ఓరుగల్లు నిలయంబున కోటలం పడ్డ రాళ్లపెం
బరువుల కృంగుదాని'

శ్రీనాథుని మనస్సు నిట్లు వర్ణించుచున్నాడు.

'శారదాంఘ్రిద్వయార్చనాంభోరుహంబు
వికసితంబైన మనసులో'

క్రోధలోభాదిభిన్నభావములు ప్రదర్శించుటలో ఇతనిది విచిత్రమైన సేత. దీనికి ఇతని రాజ్యప్రదానము, పాణిగ్రహణము చక్కని యుదాహరణములు.

ఇతడు శ్రీనాథుని సీసపద్ధతి ఎంతచక్కఁగా నమర్చుకొనెనో! అతని సీసపాదములే తెచ్చి తాను తన సీసపాదములు వానిలో కలిపి తెలిసిన వారినే భ్రమింపజేయుచున్నాడు. దీనివలని కవి గొప్పశక్తి యట్లుంచి ఆ కావ్యమునకు వచ్చిన యౌచిత్యము విచారించునది.

ఇంతవరకు వర్ణింపబడిన గుణములు సామాన్యములు. ఇవి చాలమంది కవులవద్ద గోచరించవచ్చును. ఇవి మొదటితరగతి గుణములు. ఇంతకన్న నుత్తమములు రెండవతరగతివి. ఇవి చూడుడు.

కవి తనవస్తువులో లీనమగుచు ప్రకృతిలోగూడ లీనమగును. ఈ గొప్పతనము సంస్కృతకవులలో చేయివేసినచోట నెల్ల తగులును.

11 వ పుటలో

'ఆడుచున్నది రెక్కలార్చి గరుత్పతి
తెలుగుజెండాకర్రి తీసి రేల......'

ఈ ఆవేశము, ఈతన్మయత్వము పిల్లకవుల కందునది కాదు. ఎచ్చటనో నున్నతలోకముల నున్నది. అక్కడికి చేయిచాచుటయే కష్టము.

మనస్వితఅనునది మహామేధావుల లక్షణము. వారియూహలు మన యూహలను మించిపోవును. మనమనస్సులకు తగలనిది వారి మనస్సులకు తగులును. ఒకొక్కప్పుడు వారి మనసువెంట వారుపోయినదూరము పోలేక 'సీ' అని తిరస్కరింతుము. ఈయుదాహరణములు చూడుడు.

'ఈ జీర్ణకుగాత్రము మేమిచూపించును
తెనుగురారాజు పండిన యశస్సు'

శ్రీనాధుడు డిండిమభట్టు నోడించుటకు రాజసభకు పోవుచున్నాడు.
'తనవెంట వచ్చుశిష్యునిగాంచి నవ్వును, ఈప్రిజడోహ గ్రహించినట్లు తన వైరియైన వాదన నూహసేయును తనలోనతానె వాదనలుపెంచి'

డిండిమభట్టు ఢక్కపగుల గొట్టిరి.

'అదిపగిలించినారు వలయంబులునై విరళీకృతంబులై
కదలెనుశబ్దము'

ఈరచన కాళిదాసునకు సన్నికృష్టమైన శక్తికలది.

ఇంకొక దివ్యమైన గుణము. అది నేటి కవులలో తోచరానిది. అది ఆస్తిక్యము. మన భారతీయ కర్మలు, భారతీయమతము, వీనియందు నిరాదరణము, తిరస్కృతి ఎంత చిక్కగా దేశమున వ్యాపించినదో అందరకు తెలిసిన విషయమే. 35 వ పుటలో

'వైదికకర్మ లౌకిక
ప్రేరణమయ్యె మంత్రవిధులే కద నిత్యము వృద్ధిమూలముల్'

మరియొకడు. ఇతనికి పురాణములకు చరిత్రలకు భేదము కన్పించదు తక్కిన చాలమంది నేటి జనులకువలె ఇతనికి పురాణములు కల్పితములు కావు. దీని కుదాహరణములు వేనవేలు. చూడుడు. 01వ పుట 1, 2 పద్యములు, 21 వ పుట 4 వ పద్యము, 42 వ పుట 1 వ పద్యము, 55వ పుట 1 వ పద్యము.

ఇవి రెండవ తరగతి గుణములు ఇంక మూడవ తరగతివి. ఒక దానికన్న నొకడు ఉన్నతమైనవి వరుసలో చెప్పబడును. కవి కథలో తన్మయుడై కథలో నావేశము కలచోట ఆ యావేశములోన తానొకడై కథను నడుపు పట్టుల నిర్వహించగల్గి యుండుట అప్రతిమానమైన మహాకవి లక్షణము. తిక్కన, ధూర్జటి, సూరన్న, (సూరన్న యీగుణము మహా లౌక్యము చేత సంభాషణా వైచిత్ర్యముచేత సమకూర్చును. తక్కినవారు మహావేశములో తాము సారస్వతకవులైన శక్తిలో నింపుదురు.) కృష్ణరాయలు, వీరు మన తెలుగులో నీ లక్షణము కొన్నికొన్ని ఘట్టములయందు సందేహము లేకుండ ముద్రగుద్దుకొన్నవారు. ఇది రసజ్ఞునకు మానసైక వేద్యము. హంపీస్థాపనలో 16, 17 వ పుటలు చూచునది తళ్లికోటయుద్ధము, కనకాభిషేకము దీనికి ఉదాహరణములు.

పాత్రపోషణ, ఈమాట కర్థము నిర్ణయించుట చాల కష్టము. దీనిని గూర్చి అభిప్రాయ భేదములు చాలకల్గియుండవచ్చును.

'క్వ వయం క్వ పరోక్షమన్మథో మృగశావైస్సమమేధితో జనః?'
ఇచ్చట ఔచిత్య భంగమన్నవారును గలరు.

'రే హస్త దక్షిణ..............
.............................
.............................
సీతావివాసనపటోః కరుణా కుతస్తే?'

కాలానుగుణముగ ఇది భగవంతుని శీలములో మచ్చయైనది.

సమర్థుడైన తండ్రివద్ద సమర్థుడైన కుమారుడు తన సామర్థ్యమును పొగడికొనుట ఒకరు పాత్రపోషణ యందురు. దానిని మరుగుపరచుట ఇంకొక రకపు పాత్రపోషణ. ఈ కావ్యమున కొందఱు చరిత్రపురుషుల శీలమును కవి తనకు తోచినట్లు నిర్ణయించినాడు. ఇందు రామరాయల, తిరుమలరాయల పాత్రపోషణలు, విన్నవారికి కొంతకష్టముతోచినది కూడను. రామరాయలు రాజనీతివేత్త. మహాసమర్థుడు. దైవముచాలక తళ్ళికోట అట్లయినది కాని ఈకవి అభిప్రాయము యుద్ధభూమిలో గెలిచినవారికి ధనము పంచి ఇచ్చుట చాలవరకు ఆయనదోషమని. ఇదినిజమే అనికూడ తోచును. అతని యందలనికి గౌరవమును లేకపోలేదు. 'పూజ్యుడుపూర్వము అంత్యవర్తనమున మతిలేనివాడయి' అని 'రణమునందె కొలువుకుదిరె మాయాంధ్రులకొంప కూల్ప' అని, ఈమాటలవలన కవి తనయూహ చక్కగా వెల్లడించినాడు. ఇంక తిరుమలరాయల విషయములో, తళ్ళికోటలో, తెలుగు లోడినంతనె తిరుమలరాయలువిద్యాపురివదలి పారిపోవుట న్యాయ్యమా కాదా అన్నచర్చ చాలమంది చరిత్రకారులను విచారణలో పెట్టినదే. కవి శౌర్యముకలవాడు. ఆనెగొందె ప్రత్యక్షముగాచూచి తానైనచో ఆరెండువందల గజముల గొందెను చక్కగా రక్షించగల్గుదునని యనుకున్నాడు కాబోలు. ఒకసారి బందరు హాస్టలులో, హాస్టలు గేటుమూసి మడతమంచపు ఇనుపచువ్వ చేగొని నాల్గువందల రౌడీల నడ్డగించినవాడు కవి.

శ్రీనాథుని పాత్రపోషణ. ఇదిచాల క్రొత్తగా నున్నది. శ్రీనాథుడు వేషముచేత కర్మిష్ఠియైనబ్రాహ్మణునివలె నుండక కొంచెముపైలా పచ్చీసు మనిసిగా నున్నట్లు వర్ణింపబడెను. ఇది నిజమేనేమో! మహాకవులు తిరుపతివేంకటేశ్వరులు కూడ కవిత్వమును సంధ్యావందనమునకు బావగా రని చెప్పిరి.

తిమ్మరుసు సృష్టి చాల విచిత్రమైనది. ఆయన కృష్ణదేవుని భక్తుడు. చరిత్ర యాపాదించుచున్న ఆయనయందలి దోషమును కవి నిరాకరించెను. కృష్ణరాయలకు పశ్చాత్తాపము కల్పించెను.

ఇంక విద్యారణ్యసృష్టి. ఇదియును శ్రీకృష్ణరాయల ఆముక్తమాల్యదను గురించిన పద్యములును, వాని కవియే సాటి. అందు ఆముక్తమాల్యదను పిండి ఒడిచెను. విద్యారణ్యునికి ప్రాణప్రతిష్ట చేసెను. ఆ వేదభాష్యకర్త ఎంత రాజనీతివేత్తయో, ఎంత ధర్మగ్లాని పరిహరింపవచ్చెనో, ఆ పద్యములు చూచిననే తెలియవలయును. ఆ పాత్రపోషణ మట్లుంచి ఈ ఒక్కసంగతి చూడుడు. 21 వ పుటలో త్రికాలగతులు [పురాణకాలము, యుగమధ్యకాలము, వర్తమానకాలము.) రాజనీతివేత్తలు ముప్వురను పేర్కొనెను. వారు ముప్వురు భారతదేశపూజకొరకు బహ్మమే మూడుమూర్తులుగా నవతరించిరట. మొదటిమూర్తి వశిష్ఠుడు, రెండవమూర్తి విద్యారణ్యులు, మూడవమూర్తి గాంధి.

ఒక మాటవెంట, ఒక పోలికవెంట, ఒక భావమువెంట చేయబడెడు పాత్రపోషణ మహాకవియే చేయగల్గును. మహారసజ్ఞుడే దానిని తెలిసికొనగల్గును. ఇందు గాంధీవిద్యారణ్యుల రాజకీయవేత్తృత్వము, తపోనైష్ఠికత్వము మన మెరిగినవే. వశిష్ఠుని తపోనైష్ఠికత్వమే మన మెరుగుదుము. ఆయన రాజనీతివేత్తృత్వ మెట్టిదో మన కేమియును తెలియదు. ఇచ్చట కవి దానినిగూడ మన మనస్సునెదుట విచిత్రముగ సాక్షాత్క

రింప జేసినాడు. ఈ కృతి ఒక మాటతో ఎంతో పూర్వకథావిషయము ధ్వనించుట కొద్దిమంది చేయగలరు.

'యయాతేరివ శర్మిష్ఠా భర్తుర్బహుమతా భవ' అన్న మాటలో శర్మిష్ఠ యెడల యయాతికి గల బహుమానము ఎంతో ఊహ కందరానిదిగా నున్నది. దానిని కణ్వుడు పోలిక తెచ్చుకొనెను. అట్లున్నది యిచ్చటి యీ వశిష్ఠశబ్దప్రయోగము.

ఇతని ఔచిత్యమునకు పరమోత్కృష్టమైన యొక యుదాహరణము. రాజ్యప్రదానమునుండి. నాగమనీడు రాయలమాట కెదిరించి చోళుని గెలిచి తానే రాజైనాడు. ఆద్రోహి నెవరు పట్టి తెత్తురని నిండుసభలో రాయలు గర్జించెను. పట్టి తెత్తునని లేచినవాడు నాగమనేని కొడుకు వీరమనేడు. అతడట్లు లేచుట భిన్నులకు భిన్నభావములకు స్థానమిచ్చెను. తిమ్మరుసు ఇతడీ పనికి చాలునే కదాయని ధైర్యము వహించెను. అతడు నిజమైన దేశభక్తుడని రాజు సంతోషించెను. ఎంతరాజభక్తుడని పండితులనుకొనిరి. ఇతడు దండ్రితో షరీకు అగునేమోయని అనుకొన్నవాడెవడును లేడు. ఓహో, ఏమి యీ ఔచిత్యము. అట్లనుకొనుట వీరమనేనికిగాని, రాయలునకుగాని, అప్పాజీకిగాని, పండితులకుగాని తగనివిషయము. అట్లనుకొనెనేని తిమ్మరుసు మనుష్యులను గ్రహించలేని వాడగును. మహామంత్రి అట్టివాడు కాదుగదా. అట్లనుకొనెనేని రాజు తనపాలనానైశిత్యమునందు నమ్మకములేనివాడగును. పండితులనుకొనినచో తజ్ఞులే కారు. (వారు తజ్ఞులు పరమార్థము తెలిసినవారు.) కాని అట్లనుకొనినవారు కలరు. వారు పాండ్యసోదరులు; రాయలను శరణు జొచ్చినవారు. వారట్లనుకొనుటలో ఎంత ఔచిత్య మున్నది!

కవి యచ్చటచ్చట వాడుక భాషాశబ్దములను ప్రయోగించెను. పాణిగ్రహణము మొదలైన వానిలో వృత్తమును మార్చెను. అనగా ఏదో క్రొత్త వృత్తమును తెచ్చెను. అది రాజ్యప్రదానములో. ఈ రెండుచోటులను ఇవి

చేయుట ప్రత్యేకప్రయోజనార్థమై. వాడుకభాష ప్రయోగించినచోట తిమ్మరుసునోట నిందను సూచించుట కొరకును, రాయలనోట వినయము సూచించుటకును. రాజ్యప్రదానములో వృత్తమును మార్చినది, నాగమనాయని అహంకారము, అతని తప్పుతోవను పోవుటకు ధ్వనించుటకు ఇది ఎంత మంది కవులు చేయగలరు?

శిల్పమను మాటకున్న అర్థములో కొంతభాగము బీజనిర్వహణముల ఐక్యమని చెప్పవచ్చును. ఇది చాల గొప్పకావ్యగుణము. కావ్యమునకే గాదు నాటకమునకే గుణము. విశాఖదత్తమహాకవి ఆరవయంకములో సిద్ధార్థకునిచే ననిపించెను.

'తాకిం కుకవికిదణాడఅస్స విఅ అణ్ణం ముహేఅణ్ణం ణివ్వహణే'

అని.

(కుకవివ్రాసిన నాటకము నందువలె ముఖమునందొకటి, నిర్వహణమునందొకటి అని.)

ముఖనిర్వహణముల యైక్యము సాధించలేని కవి కుకవి యన్నాడు. ఈ ఐక్యము మహోత్కృష్టముగా నిర్వహించెనా అతడే మహాశిల్పి, అతడే మహాకవి. ఈ కావ్యమునందు ప్రతి చిన్న కావ్యము ఇట్టి శిల్పమునకు ఉదాహరణముగా నున్నది. కనకాభిషేకము చూడుడు భాషావాదన విషయమైన డిండిముని ఢక్కాప్రశంసతో కావ్య మారంభింప బడ్డది. తెల్గుభాషా సరస్వతి 'పైడిటంకాల కట్టులతోడి నగలు' విలుచుకొనుటతో నవసానమైనది కథావస్తువునకు సంబంధించని అనవసరమైన ఒక్క యక్షరము లేదు. కావ్యము వెదకిచూచినను ప్రత్యక్షరము, ప్రతిశబ్దము, ప్రతివాక్యము, ప్రతి అలంకారము, కావ్యరసోన్ముఖముగానే పరుగెత్తును. ఇది మహాశిల్పము. మిక్కిలిగా మాట్లడినచో ఇంతకన్న సిల్పము లేదు.

అసలీకావ్యారంభమే రమ్యము. కవి పాడువడ్డవిజయనగరమున నిలుచుండి ఒక్కసారి యూహించినాడు. సరిగా మనస్వియైనవాఁడిట్లే యూహించును. హంపి చూడవలెను చూడవలె ననుకొని చివరకుపోయి చూచినవాఁడిట్లే అనుకొనును. విజయనగరమును గూర్చి చరిత్ర చదివెను. కావ్యములందు ఆ మహారాజ్యప్రశంస చూచెను. అది అంతయు అతిశయోక్తి అనికొనినాడట. ఒక్కసారి చూచినవెంటనే అది కాదని తెలిసికొనెనట. మరల నిది ఎంత ఆలంకారికమతానుసారిగా నున్నది.

'ఆశీ ర్నమస్క్రియా వస్తునిర్దేశో వాపి తన్ముఖం'

సంస్కృతకవులు తరచు వస్తునిర్దేశమే చేసిరి. వారందరు తెలుగు కవులకన్న ఎక్కువ శిల్పులు గనుక, శిల్పదృష్ట్యా నమస్క్రియ రెండవ రకము. ఆశీస్సు మూడవరకము.

అన్నిటికన్న పరమోత్తమమైనది నాటకకర్తలకే తెలిసిన భావివస్తుసూచి వాక్యనిక్షేపము. ఇది ఒక ఉత్తమధ్వని. సంస్కృతనాటకములనిండ నిండి తొణుకాడుచున్నది. అది సూక్ష్మముగా ఇతనియం దొకచోట గోచరించినది. పాణిగ్రహణములో 69 వ పుటలో

'గజపతి ఇంటిలో పులిముఖంబున గోవు జనించె'

ఈవాక్యము గజపతి కూతును నిందించుచు నన్నమాట. ఆమె కృష్ణరాయలయెడ బద్ధానురాగయై ఆయనను చంపుట కొప్పుకొనలేదు. నిజముగా నామె ఆవర్ణనమునకు సరిపోయినమనిషి. తండ్రి అదే అనెను. తరువాత గొన్నాళ్లకు ఆమెయును, రాయలును సాయంవాహ్యాళికి పోయినప్పుడు గాలిలో తిమ్మరుసు నోటినుండి యీమాటలే యూదఁబడెను. అవి దంపతుల చెవులఁబడెను. వారి యప్పటి తన్మయత్వమెట్టిదో, పాఠకుని తన్మయత్వమెట్టిదో.

ఈధ్వని సంస్కృతనాటకకవులు సహస్రముఖముల విజృంభింపజేసి కొని తమ నాటకములయందు సర్వతః నిక్షేపించినది. ఇది బీజరూపముగ నీ కవియందు వెలువడినది. ఈ సంగతి అతనికి తెలియును. పెద్దయై చాలగొప్ప నాటకములు వ్రాసెదనని నాతో ననుచుండెడివాడు.

*   *   *   *   *

అనేక గుణము లీ చిన్నిపాత్రములో నున్నవి. అందుచేత విషయబాహుళ్య మెక్కువ, విస్తరింపు తక్కువ యైనది. ఇతడు బ్రతికినచో ఎంతవాడయ్యెడివాడో? ఇందందు శబ్దగతదోషములును కలవు. అవి చాలస్వల్పములు. మహారాజ, కలబడే, హర్తకుడు మొదలైనవి. పరజా అను శబ్దమీయన ప్రయోగించెను. ఇది అన్యదేశీయము. దీనినే శిష్టు కృష్ణమూర్తికవి పరదా యని ప్రయోగించెను. ఇది పుర్దాశబ్దభవము. ఈ దోషములు బహుగుణకమైన ఈ కావ్యములో పట్టింపునకు రావు.

‘ఏకో హి దోషో గుణసన్నిపాతే నిమజ్జతి.’

గుంటూరు,
20—1—33.

విశ్వనాథ సత్యనారాయణ.

# హంపీ క్షేత్రము

## నేటి స్థితి

౧

అవి చరిత్రలో చూచిన యణువు లట్టె
మరువబడినవి, అవి కావ్యసరణియందు
అతిశయోక్తులు నమ్మరాదయ్యె వాని
కల్ల నిజమయ్యె నీవు సాక్షాత్కరింప.

పొంగిపోయిన యెడదలో పుటము పెట్టి
రగుల జొచ్చెను మాదు సామ్రాజ్య నాశ
నంపు తలపులు లోని యానంద మంత
యావిరిగ మారె, ఆర్ద్రము లాతలపులు.

బ్రతికియు వేయి, ప్రాణములు బాసియు వేయుమ దేభ మన్నసా
మెత కనుగూపమా చరితమేటుమి నీయది కానిచో మహో
న్నతి నఖిల ప్రపంచ గణనంబున మాయనికన్న నేటి దు
ర్గతి గనికూడ మాయుటకు రాదు భవత్కథ శాశ్వతం బటే.

## కొండలు

కొండకుకొండకున్ ప్రకృతి కొక్కెములూదెను, లంకెలంకెలై
చండసురాధిసాయుధ వశంబులు గానివి బారుబారులై
యుండె మహాద్రివప్రవలయోన్నత గోపుర దుర్గపట్టణం
బెండిన యేటిదిబ్బవలె నెట్లిటు బీటలు విచ్చిపోయెనో!

ఒకకొండ కొకకొండ ఊపి రాడగనీని
ఉరిత్రాటియుచ్చు "లా" నొప్పు నొకట
ఒకకొండ నొకకొండ యొడిలోన లాలించి
చుబుకంబు నిమురు "లా" చొచ్చు నొకట
ఒకకొండ నొకకొండ ఓడించి యెత్తులో
జబ్బలు చరచు "లా" సాగు నొకట
ఒకకొండ రాజు పేరోలగంబున గట్లు
కొలిచి యుండినలాగు కుదురు నొకట
కొండలును రాతిబండలుగూడ నిట్లు
మానవుల చేష్టలం దోనమాలు దిద్దు
వరవడి గ్రహింపగా జీర్ణ వైభవముల
మరచి పోగల్గుదుమె తెల్గు చరితమందు.

అచలము లంచెలంచెలుగ నల్లిన కోటల దాట రీనదీ
ప్రచలతరంగ ఘాతముల బాధకు నక్రనిశాత దంతపున్
రుచులకును, పైన కూల్చెడివిరోధులబండలకున్ తెగింప లే
క, చకితులైన మూఢులు వికర్తనకర్తలకేటు తుదిన్ నృపుల్.

## తుంగభద్ర

పరిఖావ్యాజముతోన చుట్టుకొనె పంపాస్రోతమాత్మీయ సుం
దర నీలాకృతి తత్పురాద్రిచయబద్ధస్వాంగయై వప్రబం
ధురదుర్గ ప్రతిబింబితాంబు చలనోద్యోగంబులో పొంగి శ
త్రురయంబున్ పరిమార్చి నైజబలమందున్ పొందెనా సన్నుతుల్.

నిగనిగలాడు సోయగము నాదేకాని
నీలిమబ్బులకు రానేర దనుచు
గబగబ నడచు లాఘవము నాదేకాని
తెలిమబ్బులకు వట్టిదే యటంచు
తళతళ లాడెడు తళుకు నాదేకాని
మబ్బు దివ్వెల నుత్తమాట యనుచు
జిలుజిల్లు మనిపించు చలువ నాదేకాని
వర్షాభ్రముల రిత్త వాక్యమనుచు
సొగసులో పారుదలలోన చుట్టుపట్ల
చిందుశీకరములలోన జీవనముల
లోన పంపాస్రవంతిక సానువులను
వ్రేలు మేఘప్రవాహాల నేలుకొనును.

## ౨
## రాళ్ళు

శిలలు ద్రవించి యేడ్చినవి జీర్ణము లైనవి తుంగభద్రలో
పల గుడిగోపురంబులు సభాస్థలు లైనవి కొండముచ్చు గుం
పులకు చరిత్రలో మునిగిపోయిన దాంధ్రవసుంధరాధిపో
జ్జ్వల విజయప్రతాపరభసం బొక స్వప్నకథావిశేషమై.

నునుపులు సానబెట్టక యె నూత్నము లెప్పటి కప్పుడే శిలా
గణములు, ఒక్కటొక్కటి శకంబులనాటి చరిత్ర నూరిపో
సిన యది తత్కళాప్రతిభ జీల్చిన దుష్టవిధిప్రధాన సా
ధనములుగూడ విస్మయవృతంబులుకించి దుపాత్తదుఃఖముల్.

ఈపెనుకొండబండ లెటులెత్తిరొ ఆకసమంట లాఘవ
ప్రాపితకార్యమా యిది "సభాస్థలులైనవి కోటలైనవం
తా పనిహాండ్రి కౌశలవిధానమె చూపు బలే" నవీనయం
త్రోప్రకృతుల్ విదేశపువిధుల్ పిసరంతయు నేర్చినారటో!

కొక్కెముల్ రాతినొక్కులుగాగ ఉయ్యాల
సలిపినా డొక కొండపలక తొలిచి
సోపానములు రాతిసుళ్ళుగాగా నుయ్యి
కొట్టినా డొక కొండగుట్ట తొలిచి
దూలముల్ రాతిబాదులెగాగ హర్మ్యము
కట్టినా డొకకొండకటిని తొలిచి
వేదులెల్లను రాతివిరుపులుగా రచ్చ
దిద్దినా డొకకొండదిబ్బ తొలిచి
సర్వనిర్మాణముల నదిర్చయుచ. నందె
శిల్పి చేతిసాధనముల చెక్కినాడు
మరలు లేకుండ యంత్రాలమహిమ లేక
ఆమహాశక్తికిని హేతు వరయ లేము.

సర్వనిర్మాణమును శిలాస్థావరంబు
నాడు హాంపీవెలుంగు విజ్ఞానమందు
సర్వనిర్మూలనము శిలాస్థావరంబు
నేడు హాంపీ నశించిన పాడుస్థితిని.

తి మ్మ ర సు క చ్చే రీ

తిండికి లేక ఎంగిలి జీతించిన మేనున తెల్గురాజ మా
ర్తాండుని తేరుపై ప్రణవతత్త్వము దెల్పెడి బాలకృష్ణుడై
యుండిన మంత్రితిమ్మరుసు ఊహల పావనమైన రచ్చలో
మండిన మంటతో నదియు మారె మసీదుగ మాచరిత్రలో.

చా క లి దా ని మే డ

[రామరాజు చాకల కన్నెను వలచినాడు. దానికి దివ్యభవనముకట్టించినాడు. తురకలు బద్దలుకొట్టినా పగలకుండ దాని పూర్వవైభవము ఇప్పటికీ కాస్త కనిపిస్తుంది.]

చాకలికన్నె లేనగవుచాటున ముత్తెపుపంట మానస
వ్యాకులమైన తచ్చరణవాతరసోద్ధత ఘూళిఘూళిసర
స్వీకృతము స్తకుండయి వసింపగ గట్టినమేడ శిల్పవి
ద్యాకృషిలోనశిల్పికిసతంబౌక భావములూరు వ్యాఖ్యయా.

చాకలిమూటలో మురికిచాలుల శాంతియు సేవ ఓర్పు లే
కీకృతమాట గాంచి గుణకీర్తన చేసెను రామరాజు మా
చాకలికన్నె వన్నె పరజా తళుకీనిన మేడగోడలన్
తాకిన చిత్రచిత్రముల తల్పముపై ప్రణయామలాత్ముడై.

## అష్టకోణ జలక్రీడాగారము

జలధారాంతర కేళికానిలయ మష్టాస్యంబు తత్క్రీడలో
వల స్వేచ్ఛావరణీయు లూగుదురు శుంభద్యౌవనగంగాసరి
త్కలహంసీమృదు రావగీతములనాకాంక్షించుచున్ రాచవా
రలుచేటీజనహాస్యవాగమృతధారామోహితాత్మవధుల్.

## దురంతస్మృతి

బాకుపోటున చిమ్మబడిన నెత్తురుజల్లు
వెల్లవేసెను రాజవీథి నిచట
గళపాశములు నీల కబరీభరంబుల
పదనులో మిత్తి సాపడెను యిచట
కులదేవతకు మ్రొక్కుకొనువేళ హారతి
పొగలతావికి కత్తు లెగసెను యిట
అంత్యసందేశగాఢాలింగనంబుల
కలియనొత్తెను చురకత్తి యిచట
శిరముతెగి మొండెమై కోటబురుజుమీద
పట్టక నిలిచిన "కాపలా" భయముచేత
శాత్రవులు కోట కెగబ్రాక జంకి సమయ
మునకు వేచుక తలదాచుకొనిరె యిచట.

## దేవాలయములు

ఏదేవి చిలికెనో ఈపాలమీగడ
విట్ఠలాలయశిలా వేదులందు

ఏజ్యోదుచిం దెనో ఈ రక్తగంధము
నరసింహదేవు పేరురముమీద
ఏశిల్పిదిద్దెనో ఈకారుమబ్బులు
ద్వారపాలకరాము తేరు*మీద
ఏరాజుతూగెనో ఈతులాడోలలో
తులసిబంగారు మొక్కలకు మ్రొగ్గి
ఏమహాభక్తు డిట జపియించినాడో
దివ్య కోదండరామ పథిశ్రమాప
నయన శబరీఫలాపేక్ష నియతుఁగుచు
కాలపుం దాటులందు సంకరము లన్ని.

ఆంధ్రాధిపాతపత్రాచ్ఛాదనాచ్ఛ వై
రూపాక్షనాథు కర్బురపుకాంతి
♦ సరిగమపధనిసస్వరవల్లకీతుల్య
రవ విఠోబా స్తంభ రాగఫణితి
కోదండరామ సాంగోపాంగ నీలరో
చిఃప్రసారార్ద్రి శిలాప్రతిష్ఠ

---

* ఈ గుడిని హజార్ రామస్వామి ఆలయ మంటారు. అక్కడవున్న రాతిరథముమీద చిత్రములను గూర్చి.

♦ ఇది విఠోబా ఆలయములోనిది. అక్కడి స్తంభనిర్మాణం బహు చిత్రంగావుంది. ఒకపెద్దస్తంభంమధ్యవుంటే దానిచుట్టూ ఏడు పిల్లస్తంభాలు వుంటవి. అవి ఆరోహణావరోహణక్రమంగా సప్తస్వరాలు పలుకుతవి.

ద్వారదేశాధిష్ఠ శ్రీరామదేవాల
యస్థ శిలా చిత్రయజ్ఞవాటి
పన్నగస్వామిశయ్యా సపాండురారు
ణచ్ఛవి ప్రసన్న ప్రశాంత ప్రమోద
పద్మనాభ మహాదేవు ప్రతిమఁ గాంచి
విస్మయాధిక్యమున దేహవిస్మృతులము.

కోదండరామస్వామి

ఇనవంశోద్భవుఁ డాలికై రణము చేయించెఁ గదా నీకు నై
తన కోదండము నెక్కువెట్టెనటె న్వార్ధిం బామహాదేవదే
వునికే కల్గ మనుష్యమాత్రులకు తప్పౌనె బలశక్తిప్రతా
ప నిగూఢుల్ సుతులుండగా కలిగెనా పంపాసతీ! దుఃఖముల్!

నరసింహస్వామి-విరూపాక్షస్వామి

గజనిమహమదు కోపించి కత్తినెత్త
సోమనాథుఁ పిడికెఁడు చూర్ణమయ్యె
నారసింహునికోరల నఱికె నేఁటి
కీవిరూపాక్షుకంటిలో నిసుము చల్లి.

౩

మంటలో నీకుమూర్తిని మాడ్చునాడు
కామదహనార్చిలో అగ్నికణ మొకండు
గాని కన్పింపబోదు ముష్కరవిరోధి
ఖడ్గములు పూతములో? రోషకలుషితములో?

## సంకీర్ణములు

ఆంతరంగిక భాషణాలయంబున దిమ్మ
పగులు చూపింప దిప్పటికిగూడ
పంపాసరస్సులోపల లేతతరగలో
విరుపు కన్పింప దీవేళగూడ
"చిగురుకొమ్మైనను చేవన్న" పెద్దన్న
నుడి పొల్లుగాని దిప్పుడునుగూడ
* భీమసేనేక్షణాభీలరక్తిమలోన
నలుపు కన్పింప దీనాడుగూడ
జడము లివి చేతనత్వంపుజాడ లేల
నేటికిని వీనిలో నిట్లు నిలిచిపోయె?
దివ్యసామ్రాజ్య పీఠాధిదేవతయగు
మా తెలుగువీర్య మేల యచేతనంబు?

ఈ జీర్ణకుగ్రామ మేమి చూపించును
తెనుగు రారాజు పండిన యశస్సు
ఈ "లంజదిబ్బ ♦" యం దేనీతి నిలుచును
రాకాసి రేడంటరానిమంట

---

* కమలాపురము వెళ్లే త్రోవలో నగరరక్షకుడుగా పనిచేసిన భీమనాయకుని ప్రతిమ నల్లరాతీమీద ఎఱ్ఱరాతికళ్లతో చెక్కినారు. బ్రతికిఉన్న మనిషికి కోపంవస్తే ఇంత కంటియెరుపు ఉండదు.

♦ అప్పటి భోగమువాళ్ల వీథిని ఇప్పుడు లంజదిబ్బ అంటున్నారు. ఇక్కడే సీతమ్మను రావణుడు అపహరించి ముట్టుకోబోయి పతివ్రతాగ్నికి భయపడి గడ్డతో అమ్మవారిని రథముమీద పెట్టుకొన్నాడట.

ఈపాదుగుళ్ళలో నేమి శేషించెను
తెలుగుభక్తుడు కత్తితెగిన యెరుపు
ఈకొండకోనలం దేమి శబ్దించును
వాల్మీకి యమృతంపు వాసచినుకు
భారతీయపురాణ రూపములలోన
తెలుగుసామ్రాజ్యమును వన్నె దిద్దుకొనెను
జీర్ణ విద్యామహారణ్య సీమయందె
కనుక ఫలితము రెంటనొక్కటిగ నిలుచు.

రామయ్య మర్కటరాజుతో భాషించు
గుట్టరాయలవారి కోటకొమ్మ
సీతమ్మ స్నానాలు చేసి జపించిన
రేవు శతుృలు తేలలేనిలోతు
మాతంగముని తపోమహిమ నేర్చినకొండ
గుహ కమలప్యూహాగుణము కలది
శబరి యెంగిలిపండు చవుల నూరినగుహ
రారాజు దైన ఫిరంగిశాల
మాపురాణ వీరులనాటి మహిమలెల్ల
అంధ్రసామ్రాట్ప్రజా రక్షణాలయములు
గా స్థిరపడినవి నిజముగా కనబడి
తుదకు పౌరాణికములట్లు తూలిపోయె.

## మ హా ర్ణ వ మి శా ల

[దసరా దిబ్బ]

కురిసిన దెచట వాక్కులజృంభణములోన
కవిరాజుపైన బంగారువాన
సలిపిన దెచట ధూర్జటి దివ్యలేఖిని
నవ్యవారాంగనా నర్తనంబు
తొడిగిన దెచట నిస్తుల రాజహస్తము
కవిపితామహు కాలి కంకణంబు
విరిసిన దెచట ప్రవీణవాచస్పతి
రామలింగని హాస్యరస సమృద్ధి
అది శిలలదిబ్బ దసరాలకైనదిబ్బ
తెలుగు లలితకళాదేవి తీర్చినట్టి
కొలువుకూటపుదిబ్బ వన్నెలకుదిబ్బ
మా మహార్ణవమీశాల మంటపంబు.

ఆడుచున్నది రెక్కలార్చి గరుత్పతి
తెలుగుజెండా కర్ర తీసి రేల
పిలుచుచున్నది పాలపిట్ట రాయలపేళ్ళు
వరుసగా గద్దె నెక్కి రధియేల
పాడుచున్నది రిచ్చపడి కోకిలాంగన
అష్టదిగ్గజము లేమైరి రారు
విలుచుచున్నది నెమ్మి విసిగి వన్నెలరాళ్ళ
తళుకు కమ్మదేల వర్తకులగుంపు

ఆంధ్ర సామ్రాజ్య నాటకాభ్యంతరమున
చివరతెర జారిపోయినచిన్నె లరసి
మంగళంబును బాడినమాడ్కి నేమొ
తీరి గొంతెత్తుచున్న దీ ద్విజకులంబు.

### స్నా నా ల చె రు వు

అతిథుల స్నానాలకై త్రవ్వినారటో
పనిబూని యీ రాతిపలక చెరువు
పొడిపించినారటో మడిబట్ట తగిలింప
రకరకంబులగుబ్బ రాతి మేకు
జపతపంబులకయి సమకూర్చినారటో
పుణ్యాంగనలు రాతిపూలపీట
కరగించినారటో గంధాక్షతద్రవ
స్ఫటిక శోణత రాతిసాలనురుగు
వానతడిసినభూమియై సానవడిన
ఇనుపకమ్మియునై కోతగనిన కొయ్య
ముక్కలై నీటిబొట్టుల మొనలుకరుగు
చందనంబయ్యె తెల్గు వజ్రాలగుండె
నాడు, శత్రులు ఛేదించునాడుగూడ.

### న ర్త న శా ల

కాళ్ళ పారాణిచిక్కన నృత్యవేళల
చెమటలో కరగిపోసినది "చార"

చక్రభ్రమణవేళ జలతారు తలకట్టు
తెగినముత్యాలు దిద్దినది "ముగ్గు"
విశ్రమ కేళికావేళ వాదించి ప
చ్చీసులో నెంచి కచ్చినది "పావు"
నృత్యగానపరీక్ష నెరిగి దినాభ్యాస
మునకు ధరించి విప్పినది "గజ్జె"
రేగిపోలేదూ, చెరగనూలేదు, కదలి
పంటగడి తప్పలేదు సప్తస్వరాల
కనుగుణంబుగ మోగియు మానినది లేదు
నేటికిని గిన్నరాంగనానిచయ మాంధ్ర
రాజకన్యానుసరణ పరత్వమందు
తెలుగు నర్తనశాలలో తిరుగుకతన.

వెన్నెలరేల మా తెలుగువీరులు కిన్నరకామినీ వయోఽ
భ్యున్నతి కొల్లగొందురట పూర్వము తమ్ముల రాచకన్నియల్
మన్నన చేసి ప్రేమమున మంచినగాథల జ్ఞప్తి నాకమం
దున్నను వాడుకల్ విడువనోపరు నైజము లిట్టివేగదా.

నర్తనశాలలో ప్రణయనాట్య మొనర్చిన భీమబాహువై
వర్తనమప్డు కీచకునివంటియితిహాసములోన తెల్గు భూ
భర్తపసిండిసాలపయి బారిన మ్లేచ్ఛుల కంటిచూపులన్
దర్తిలు కీచకత్వముల వంతున నొక్కడు లేడె భీముడై.

గురుపూజలో తృప్తి కుదురని సన్న్యాసి
చిరునవ్వు మొలక వంచించె నేమొ
సిరిగర్వమున దృష్టిచెదరిన సిద్ధాంతి
గుణకారలబ్ధి సంకుచిత మేమొ
కవిరాజు పద్యసంకల్ప హర్షంబున
విషమాక్షరంబు కన్పింపదేమొ
దాసియయ్యు పతివ్రతాత్వభంగము కోడి
నిట్టూర్పులో నగ్గి నిలిపెనేమొ
తెలుగురాజుకుపుట్టిన తెగులుపురువు
తొలిచెనోయేమొ ఆంధ్రుల తొలకరిసిరి
కానిచో ఎన్న డనుకోని దీనచరిత
కాస్పదంబయిపోవునే ఆంధ్రమాత !

# హాంపీ స్థాపన

[ఆనెగొందిపక్కనున్న చిన్నపల్లెటూరు హంపి. దాని స్థాపననుగురించి అక్కడివారు అనుశ్రుతముగా చెప్పుకొనే కథ యిది. ఓరుగల్లు కాకతీయులతో ఢిల్లీపాదుషాలు పోరాడి వరుసగా పన్నెండు సంవత్సరాలు ఓడిపోయినారు. చివరకు యుద్ధములో గెల్చి రాజును ఖైదీగా పట్టుకొన్నారు. హరిహరరాయ బుక్కరాయలలో ఒకరు మంత్రి, ఒకరు సేనాపతి. పాదుషా ఢిల్లీ వెళ్ళేటప్పుడు ఆ అన్నదమ్ములను జామీనుగా ఉంచుకొని, యుద్ధాలలో తనకయినఖర్చు యావత్తు ఇస్తే వారిని వదలివేస్తా నన్నాడట. తెలుగువారు డబ్బుఇవ్వలేదట. లాభములేదని పాదుషా వారిని విడిచిపెట్టి వెళ్ళిపోయినాడు. తర్వాత అన్నదమ్ములు సిగ్గుతో అడవులలో తిరుగుతూ ఉంటే శ్రీ విద్యారణ్యస్వామివారు వారి రాజలక్షణాలు గ్రహించి హంపీలో వారిని ప్రభువులుగా నిలిపినారట. కొంతకాలానికి వారు చూపిన అనాదరణకు స్వామివారు వారిని శపించినారట. ఈశాపము మార్చినాము.]

"ఆహావనష్టమైన సిరి యంతయు నీవలె తెల్గువారు, హా
మీ హరిబుక్కదేవులు సుమీ"అను మ్లేచ్ఛుని గేలిపల్కులో
సాహస మున్నదా? మరువ జాలెన? ద్వాదశవర్ష సంగర
శ్రీహరణమ్ము "తెల్గునృపసింగము' చేత పరితాపరుద్రిచేన్.

ప్రారంభోదయ నైజతేజులును, పారంపర్య శౌర్యాగ్నికీ
లారక్తాక్షులు దీనులై తురకసమాక్రిడ్బద్ధులై, వాంఛినా
రా రత్నార్పిత శీర్షముల్? జలదధారాభిన్నమై మేరువే
నీరై పోయెన? చూతురా 'తెలుగురాణీ' గర్భ నిర్భేదముల్?

అనుచునోర్గల్లు పురవీధులందునిలిచి
తెలుగుతల్లులు ఘోషిల్లి పలికినారు
హరిహరుడు బుక్కరాయలు నడుగడుగున
కుములుచున్నారు దృష్టి దిక్కులకుబరపి.

కాకతిరాజ్యవై భవ వికల్పనదక్షుడు మ్లేచ్ఛరాజు ఢి
ల్లీకి ప్రయాణమై చనె, ఫలించిన పంటల కాసుగూడ బం
దీకృత మోక్షయత్ననిరతిన్ వ్యయపెట్టరు తెల్గువారు; రి
క్తీకృత లాభనిశ్చయవిధిన్ చ్యుతులాహరి రాయసోదరుల్.

మొగిలుమరుంగునంబడి విముక్తరుచుల్ ప్రకటించుభాస్కరుల్
తెగబడలేరు కర్మనియతిన్, అటులే హరిరాయ సోదరుల్
జగముల నేలజాలు గుణసాగరులయ్యు పరాజయ వ్యథా
నిగళము దాల్చి తెల్గుజననిన్ భజియింపకరాక ముక్తులై.

సిగ్గుపడపోయి శక్తిలో మ్రగ్గిపోయి
కారడవులందు తిరుగుచున్నారు జాలి
బ్రహ్మవిద్యాఫల ప్రాప్తి ప్రభలజిమ్మ
మాధవస్వామి కరగి సన్మాన మిచ్చి.

“కాలముమారిపోయి ఘనకంబులు బొబ్బటిలంగ బొబ్బుబుల్
చాలక నిల్చిపోయినవి, శాశ్వతమౌ విజయప్రవృత్తి ఆ
శాలవబీజమే పరవశంబున పొంగి. పునఃప్రయత్న వాం
ఛాలత లల్లి నిర్మలయశస్సుమముల్ విరియించుచుండు పో.”

అనుచు కుందేళ్ళు బోయల ననుకరించు
వేటకుక్కల తరుము పవిత్రదేశ
మరసి తనపేరు దానిపై బరపి మంత్ర
పూత మొనరించి భావిసంపూర్ణదృష్టి.

వనవాసవ్రతనిష్ఠురత్వమున సర్వాంగవ్యథాకుష్ఠుఁడ
య్యును ఆంధ్రావనిఘోషలో తనకుసాయుజ్యంబు లేదంచు నెం
చెను సన్యాసి ప్రతిష్ఠ జేసెనట సుశ్రీయుక్తుఁగా హక్కరా
యుని విద్యానగరాంధ్రభూపతిసదుద్యోగంబులో పొంగుచున్.

విష్ణువర్ధను డపుడు నవ్వెనట, హర్ష
బాష్పపులకిత శంపాభవంబు నూత్న
తేజ మొక్కటి ఆంధ్రభూదేవునాసట
తోచినదియంట దేవదుందుభులు మొరయు.

అరయుచుండిరి విమానముల్ వరుస నిల్చి
తన్మహోత్సవమాధుర్యతన్మయులయి
గౌతమీ శాతవాహన శాతకర్ణి
వంశభవులును "చాళుక్యవంగడమును."

పంచాంగస్థిర సన్ముహూర్త నగరప్రారంభమా దానధ
ర్మాంచిద్భూషణవస్త్రరత్ననిచయ ప్రఖ్యాతి నాశీస్సు గా
వించెన్ భూసురవాణి; అం దొకటి తృప్తిం జెందగా లేక కో
పించెన్, పాతకులయ్యు విప్రులపు దుర్వానాథసంపూజ్యతే.

ఆ కోపమె శాపంబై
కాకోలవిషాగ్ని రేచి కాల్చినదట నను
శ్రీకము విద్యారణ్య గు
ణైకము హంపీపురీమహా శ్శేఖరమున్.

విద్యారణ్యమహర్షి నిత్యమని భావించెన్ మహారాజ సం
పద్యోగంబున హక్కరాట్కులము దేవస్వామి కన్నెర్రయై
సద్యోవైరము దాల్చి మండెనట మాత్సర్యాగ్నిలో ధూమవే
ణీద్యోతంబయి నేలమట్టమట హంపీపట్టణ శ్రీద్యుతుల్.

నిలిచి నన్నాళ్ళు నొకతీరు వెలిగినదియు
వెలిగినన్నాళ్లు మిరిమిట్లు గొలిపినదియు
విజయనగరమ్ము చరితలో విస్మృతమయి
కవిసువాక్చిరజీవితాంకమువహించె

---

# విద్యారణ్యులు

[కాకతిరాజ్యము నసించినది. దేశశోభచూచి, వెంటనే తపస్సుమాని రాజకీయములలో ప్రవేసించి హంపీలో తెలుగురాజ్యము పునఃప్రతిష్ఠచేసి మంత్రియై, సంస్కర్తయై, మతోద్ధారకుడై, మళ్ళీ తపస్సుతో ముక్తిపొందినవాడు విద్యారణ్యులు. ఈయనవిగ్రహము విరూపాక్షుని గుడివెనుక వున్నది. రోజూ పూజాపునస్కారములు జరుగుతూవుంటవి. ఏటేటా ఉత్సవము జరుగుతుందట. ఇతనికి విరూపాక్షస్వామితో సమంగా సత్కారం జరుగుతోంది. ఆవిగ్రహాన్ని చూచినప్పుడు కలిగిన ఆవేశంలో స్ఫురించిన భావాలు యీ పద్యములకు ఆధారము.]

తమము నడంచి యుత్తమపదంబును పొందిన మానులందు స్వా
ర్థమొకటె గుత్తగొన్నది పరస్పర సంశ్రియభావ బంధన
క్షమము పొల్చువ్యక్తియునుసంఘము గానినతిక్రమించి స్వీ
యమునకు లోకముం వదలినట్టిఘనుల్ నిను మెచ్చుకొందురే?

"లోకము భద్రమై సుఖవిలోకనమై పొలుపొందునాడు స్వ
ర్లోకమొ మోక్షమో గని వెలుంగుట ధర్మముగాని; లోకమే
చీకటియై విపత్తులకు చిక్కిననాడు తపంబు మోక్షముం
చేకొని ముక్కుమూసుకొని చెట్టుల గుట్టల బట్టధర్మమే?"

అని తలపోసి తెల్గుభువనప్రియయంబున కడ్డుకట్ట వే
సిన మహనీయమూర్తివని చెప్పిరి నిన్నొక విగ్రహంబు చే
సి నిలిపి నిత్యముం బ్రజ భజించుచు నుండుట గాంచి ధన్యజీ
వనపథవర్తులైతి మనువారలు నీగుడి చూడవచ్చుచోన్.

దేశక్షోభ, మరాజకంబును, మదాంధీభూత శత్రుక్షమా
ధీశోజ్జృంభణ, మార్త పౌరజనవృత్తి చ్ఛేదనోద్రేక, మ
త్యాశాపూరిత రాష్ట్రపాలక దురంతాఖ్యానమున్, కాకతి
శ్రీశుం డోడిననాడు తెల్గుధర ముంచెన్ నీయశస్సృష్టికై.

అల నందాన్వయమగ్గిలో పొగిలి స్సైరైపోవ, నందుండి మౌ
ర్యుల సామ్రాజ్యము బైటబడ్డయది విప్రుండొక్కఁ డానాశసృ
ష్టులకున్ హేతువు నీవొ, కేవలము తేజోమూర్తివై సాత్వికో
జ్జ్వలసృష్టిప్రతిపాదకుండ వయినావా? తెల్గు సంశ్లాఘనన్.

చెరిచిన దాని బాగుపడచేయుట దుర్లభ, మట్టి తెల్గురా
జ్యరమను, ఓరుగల్లు నిలయంబున కోటలుపడ్డ రాళ్లపెన్
బరువుల క్రుంగుదాని, సులభంబుగ పైకి తెరల్చి దివ్యసుం
దర రుచిమూర్తి చేసితివి తల్లిఋణంబును తీర్చినావు పో.

ఒకచేత, పాడైన ఓరుగల్ సిరులను
విద్యానగరరాజవీధి కెత్తి,
ఒకచేత, క్షీణత నొందు హిందూమత
వైశాల్యభావ సంపదల నెత్తి,
ఒకచేత, రాజకీయోన్నతిలో మంత్ర
శక్తియుక్తుల "పరజాల" నైతి,
ఒకచేత, యోగసాయుజ్యాంత రానంద
తత్వసారాచ్ఛసాధనము లెత్తి

ఇహాపరంబుల మతరాజకీయములను
ఒకటికొక్కటి పొసగని వికటవస్తు
జాలముల నైక్యపరచి నిస్సంగమందు
సంగివై సంగమందు నిస్సంగి వైతి?

అపుడు పురాణకాలమునయందు వసిష్ఠుడు: రాజ్యవేత్తలన్
నిపుణుడు సాధుపుంగవుడు నేడు మహాత్ముడు గాంధి, తెల్గుభూ
మిపతిచరిత్ర వేళనుసుమీ యుగమధ్యమునందు నీవు; మా
తృపద నితాంతపూజకు విధించిన బ్రహ్మముమూఁడుమూర్తులా?

ఒకకాలంబున నొక్కదివ్యఋషి చేయున్ రాజ్యనిర్మాణసా
ధకవర్గంబు శక్తిమంతముగ స్వాతంత్ర్యంబు స్థాపించు, న
ట్లొకదా నీదు పవిత్రజీవితము వర్తించున్, యశఃకాయ కా
ముకలోవార లెటుల్ దలంచిన సదా మోదంబు గాకుండునే?

అది జలాంతర్గత మఖిలలోకలయంబు
వటపత్రమున మోచువాఁ డొకండు
అది కాలకాకోల మగ్నిదగ్ధలయంబు
గళమునందున నిల్పగల డొకండు
అది ప్రభంజన వేగ మాకంపనలయంబు
వరముతో గెడపెడివాఁ డొకండు
అది మహాభూభార మణగద్రొక్కు లయంబు
కోడెలపై నిల్పువాఁ డొకండు

కట్టుకథ లివి పౌరాణికములు తెల్గు
రాజ్యవిలయాంతరమున నరణ్యములను
కందమూలాల బ్రతుకును గడపు వెర్రి
బ్రాహ్మణుడు రక్షకుండగువాడె? వింత?

నీకన్నన్ కడుగొప్పవారలు తపోనిష్ఠాత్మకుల్ పుట్టరే
లోకంబందున? వారి దేవతలగా రూపించి యే కోట పూ
జాకళ్యాణము సల్పినారె? ప్రజ లుత్సాహంబు రెట్టింప నీ
కే కావించు టదేలనోయి? పరమాంగీకార సూచిక్రతుల్.

“ఆత్మవత్సర్వభూతాని” యని తలంచి
నిన్ను నీదేశమాతతో నున్న తమగు
పదవి పొందించి ఆటలో పండినావు
ముక్తి నీకు దేశానికి భుక్తిభక్తి.

నీపేరు శాశ్వతంబయి
నీపేరున నిల్పినట్టి నిలయము నుసియై
నీపూజ వీరపూజో,
దీపనమయి నిల్చెనోయి తెల్గుధరిత్రిన్.

ఆకన్నమాతలో నంతర్వ్యలీల పం
చానిల స్తంభనాత్మార్చి వెలుగు
అబామ్మ మోడ్పులో నసమాక్షు సెగకన్ను
మంట రేగినసుళ్లు మాటు మణుగు

ఆకన్ను విప్పులో నఖిలరాజన్య శి
ఖాదత్తమైన వర్చస్సు మెరయు
ఆ చిరునవ్వులో నాంధ్రసామ్రాజ్య సు
శ్రీనవ్యజీవనశీల మిముడు
ఈ శిలావిగ్రహమునందె యింతగొప్ప
కుదురుకొనియుండ ఊహాలు గుములుకొనిన
ఎంతవాడవో నిను స్తుతియింప గలమె?
విజయనగరాంధ్రదేవుడ వే నిజంబు.

# కనకాభిషేకము.

గణగణ బ్రహ్మాయుధక్కయది కంచుదియంట చతుఃశ్రుతిప్రచా
రణమున వ్యాసమాని యట రాయలు మెచ్చిన కింకవీంద్రవా
రణ మృగరాజ మంట భళిరా మన డిండిమభట్టు వానిపే
రణచగ వచ్చెనా యితఁ డహంకృతి రూపము నెత్తలేదుగా!"

అనువారు "ఇతఁడటయ్యా రెడ్లకవిరాజు
డిండిమభట్టు నోడించు చిన్న
రొక్కటియు గనరాకున్నది వేషము
దక్క లేదేమొ వాదనకు శక్తి"
యనునారు నై ప్రజలంతంత పొంచి చూ
చెడువారునై వెంట నడచుచుండ
విద్యానగరరాజవీథుల నిసుక చ
ల్లిన నేలపైన రాలినది లేక
శారదాంఘ్రిద్వయార్చనాంభోరుహంబు
వికసితంబైన మనసులో వేవెలుంగు
తేజములు నిండిపోయి మదేభగామి
ఆంధ్రకవిరాజు శ్రీనాథు డరుగుచుండె.

"ఆగమంబుల నిధియైన విప్రుడు తల
నేదయ్య జుట్టు గోష్పాదమంత

శైవమతాచారసారాజ్ఞ్వగుం డట
కనరాదు పో లింగకాయు మెడను
కవిరాజ బిరుదశంఖస్వనప్రీతు
డా మంత్రివేష మెట్లావహించె
శారదోపాసనాధార దిగ్జయుడంట
పెట్ట లేదు ముఖాన బొట్టుగాని
ఈవిరుద్ధప్రవృత్తి తా నెటు జయించు
ద్రవిడ ధాత్రి మహావాణి తాండవించు
గౌడ డిండిమబుషి “నని” చూడవలెన
ఈవిచిత్ర ‘ంబు’ నని ప్రజ లేగుచుండిరి.

తనవెంట వచ్చు శిష్యుని గాంచి నవ్వుచు
ఈప్రజ యూహా గ్రహించినట్లు
తన వెరిదైనవాదన నూహచేయును
తనలోన తానె వాదనల పెంచి
తనక విజయదీక్ష ననుభవించిన పూర్వ
విషయస్మృతుల నిప్డు నెరగుపడుచు
తనగెల్పులోన పొంగును రెడ్డిరాజుల
ఆదరణాంభోధి యనుచు మరియు
దైవవశమున నోటమి తనకు కల్గు
నేమొ యను కించ కించిత్తు నెరుగబోని
తెలుగుకవిరాజు రాయాల కొలువునందు
చరణమును మోపె సభయు నిశ్శబ్ద మపుడు.

డిండిమభట్టు కీర్తిని గడించుటలో ముదితేరినాడు త
త్పాండితి దక్షిణాపథ విభావరి వెన్నెల లారవ్రాసె మా
ర్తాండుని తేజ ముట్టిపడు తన్ముఖమండల మామహోత్మ్యపై
దండుకు వచ్చినాడు ఫలితం బనుభూతము కాదె వీనికిఁ.

అని మనసులోన తలపోయు నవనిపతిని
దక్షిణకరంబు పైకెత్తి దంతదీప్తు
లావరింప మహాసభ నాకవీంద్రు
డాశుధారల నాశీస్సు లాడినాడు.

"పంపావిరూపాక్ష బహుజటాజూటి కా
రగ్వధ ప్రసవ సౌరభ్యములకు
తుంగభద్రా సముత్తుంగ వీచీఘటా
గంభీర ఘుమఘుమా రంభములకు"
పూర్వాంధ్రరాజ్య సంపూర్ణశౌర్యానల
ప్రత్యక్షపుణ్యప్రభావములకు
హింసామతోద్ధారణేందూదయవికాస
చాలితాధ్యాత్మ్యప్రచారములకు
గాఢ డిండిమభట్టు ఢా కంచుఢక్క
మోది పగిలించు సర్వవాగ్వాదనలకు
మనసుపడి ప్రౌఢరాయలమందిరమున
నడుగు పెట్టిన కవిరాజు నయ్యనేను.

“వచియింతు వేములవాడ భీమనభంగి
నుద్దండలీల నొక్కొక్కమాటు
భాషింతు నన్నయభట్టు మార్గంబున
నుభయవాక్ప్రౌఢి నొక్కొక్కమాటు
పలికింతు తిక్కయజ్వప్రకారము రసా
భ్యుచితబంధముగ నొక్కొక్కమాటు
పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని ఠేవ
సూక్తివైచిత్రి నొక్కొక్కమాటు”
వ్యాసముని వ్రోలి వాల్మీకి వాక్కు వ్రోలి
కాళిదాసునివలె హర్షకవిని వ్రోలి
ప్రతిపదరసోదయంబు నాపలుకు తెలుగు
నాయకా! నన్ను ప్రజలు శ్రీనాథుఁ డండ్రు.

వేదార్థంబులవాదమో కవితలో వీణాశ్రుతుల్ నించుటో
లేదా తర్కమొ నీతిసూత్రముల నాలింపో మరేదో వృథా
గాదా కాలము నూరకున్న సెలవీగా వేడెదన్ డిండిముం
డేదన్నన్ సరిసిద్ధమే పగులవేయింతున్ ప్రభూ, ఢక్కలన్.

గౌతమీనది పొర్లి గారవించినదయ్యె
రాణ్మహేంద్రమున నారాగము విని
వేగిమహావీథి వెదజల్లినారయ్య
ముత్తైదువులు చూపు ముత్తియముల

బంగారుపళ్ళెము బంతిభోజ్యంబులో
విస్సన్నమంత్రి సేవించినాడు
నన్ను స్వీయచరిత్ర నెన్నుకోరాదయ్య
కొత్తవాడనుగాన కొంతచెప్ప
వలసెనను కవివంకకు తెలుగురేడు
చూచె రామభట్టును చూచె తిరిగి
రణవాక్కులలో విజృంభణము పెరిగె
గ్రుక్క త్రిప్పుకో వీలులేకుండె సభకు.

"వేదాలుతలక్రిందు వెలిగించినాడంట
మారైనరాద యీమాటకేల
తర్కశాస్త్రాంభోధి తరియించినాడంట
యీయుక్తికి జవాబు నీయడేల
కవితలో వాణిరెక్కలు కట్టినాడంట
అతని ధారాశుద్ధి కందడేల
పాతంజలంబు సంపత్తి వీని జేయుంట
సూత్ర విరుద్ధ మచ్చునదియేల
డిండిముడు పూర్వరూపము డించినాడొ
కాక పుంభావవాణిగా కవి యితండు
పుట్టెనో భూమిపై' నని పొగడుసభ్యు
లా వివాదంబు పదపద మందుకొనుచు.

వాగర్థంబులలో ప్రమాణములలో వాదంబులో సూత్రచ
ర్చాగాంభీర్యములో కవిత్వమధుధారావేగ విబ్రాంతిలో
బాగోయీ కవిరాజ! యింతటి ప్రభావంబున్నదం చెంచలే
దే గర్వంబనుకొన్న నీపలుకు లన్నీ సత్యముగ జేసితో."

అనిరి పండిత సభ్యు లందంద లేచి
జయజయార్భటులందు వర్చస్సు డింది
పాలిపోయిన డిండిమభట్టుబిరుద
కంకణములెల్ల తెగగొట్టగా నృపుండు.

అనుమతి నిచ్చె డిండిము డహంకృతి చచ్చిన సాధుపండితుం
డని యెడిరీతిగా నిలిచి యాసభలో పలికెన్, "ప్రశ స్తవ
ర్తనులు జయా జయంబులవిధంబు గణింపరు నన్ను గెల్చినా
డని యని కించ లేదు వినయాధికుడన్ కవిసార్వభౌమునిన్.

నన్ను మించిన వానిగా నెన్నుకొందు
బిరుదములుతీసివేతును భేరి నిచట
పగులగొట్టింతు"నని చెప్పి బయటికరిగె
విజయఘోషలు సభలోన వెల్లి విరిసె.

'జయ, కవిరాజ నీవిజయశాసనముల్ లిఖియింతు రాంధ్ర వా
ఙ్మయచరితన్ సువర్ణ ఫలకంబులపై నిను బట్టి నాకు ను
న్నయది తెలుంగుసంస్కృతియనా రత"మంచువచించుచున్ కర
ద్వయమును మోడ్చిడిండిముడువచ్చెనులోనికికంచుధక్కతోన్

అది పగిలించినారు వలయంబులునై విరళీకృతంబులై
కదలెను శబ్దముల్ తెలుగుకావ్యసరస్వతి నూపురంబుమ్రో
యు దినము లింకనున్న వనుచుండిరి సభ్యులు రాయలున్ సభా
సదులనుచూచిపల్కెను ప్రశాంతవచస్కుడమోఘవాక్కులన్

"ఏనాటిదో ఢక్క యిపుడు ముక్కలుగాను
పగిలిపోయెను చింతపడ డితండు
ఎట్టిగంభీరుడో యిట్టిగెల్పులు పొంది
కవిరాజు మాట నొక్కటియు ననడు
ఇరువురును సమర్థులే శక్తియో రెండు
మూర్తులు దార్ఢ్యకాబోలు లేక
ఇట్టిమహాప్రజ్ఞ లెచట వింటిమి గాంచి
ధన్యులమైనాము తలచుకొలది
విస్మయముగొల్పు కథను జూపించినారు
మీ కవిత్వప్రశంసలో నాకుగూడ
స్థానము నొసంగినారు వాఙ్మయచరిత్ర
ప్రౌఢ రాయలసభ పేరు పలుకుగాన.

ఇరువురు గౌరవార్హులె జయించినవారలు గొంత యెక్కువో
దురుగద నా బహూకృతులతో పనిలే దకలంకమూర్తులౌ
గురులకుగాని యీమనుజకోటి స్వభావము మార్చుకోదు దు
ర్భరముగ దెప్పిపోయును ప్రపంచకవైఖరులెల్ల చిత్రముల్.

కాన సంభావనకై యిచ్చుతృణమేని
మేరువుగా నెంచగోరినాను
కవులార" యని రాజు గద్దెపై నాసీను
డయ్యె భటుల్ విచిత్రాభరణము
లంబరంబులు కానుకలమితముల్ గొని తెచ్చి
నృపమౌళి యాజ్ఞానిరీక్షకులయి
నిలిచియున్నారు సభ్యులు రాయ లింతగా
నొప్పబల్కెన యని యుబ్బిపోయి
నృపు డెవరి నెట్లుగా సత్కరించునోయని
గ్రుక్కిళ్ళులుమ్రింగుకొనుచును గూరుచుండి
నవ్యకవితాసనాథ శ్రీనాథసుకవి
యూహా లంభోధివీచులై యూగుచుండె.

"పదిపదినాల్గు శాస్త్రముల పారము ముట్టిననన్ను ఢంకతో
నదిమినమేటి కర్హమగునట్టి బహూకృతి యీమహాసభా
సదనములోన పండితులసన్నిధి బంగరుగద్దెమీద చే
యుదెకనకాభిషేకము ప్రభూత్తము, డిండిమగర్వహారికిన్."

అని వచియించె డిండిము డయత్నముగా సభలోన పైడిగ
ద్దె నిలిపి హేమటంకముల దెచ్చిరి రాసులు పోసినారు రా
జును తనగద్దె డిగ్గి పిలుచున్ కవిరాజును కేలుపట్టి లే
చెను పరిపూర్ణహర్ష వివశీకృతుడై కవిరాజపూజకై.

బంగారుకొండపై పరమనిష్ఠాగరి
ష్ఠుండైన శివమూర్తి శోభదోప
శ్రీనాథకవిరాజు చిరునవ్వుతో హేమ
సింహాసనమున నాసీనుఁడయ్యె
పార్శ్వాల డిండిమభట్టు రాయలు నిల్చి
దోసిళ్లతో నెత్తి రాసిలోని
పైడిటంకంబులపై పోయుచుండిరి
సభ్యులు పనసలు చదువుచుండ్రి
ఏమహారాజుపొందని యీయపూర్వ
గౌరవంబున శ్రీనాథకవి మునింగి
విజయనగర సామ్రాజ్యము విస్తరిల్లు
ప్రార్థనలలోన తన భావఫణితి నిలిపి.

దీనారటంకాల తీర్థమాడించితే
దక్షిణాధీశుముత్యాలశాల
పగులగొట్టించితే భయదవాదప్రౌఢి
గౌడడిండిమభట్టు కంచుఢక్క
విహరింపజేసితే వీరభద్రారెడ్డి
విద్వాంసుయశము దిగ్వీధులందు
పలికింపజేసితే బహుళాంధ్రజనసభా
భాస్వరుండనుచు ప్రపంచకంబు

మందర మహీధరాధర మథ్యమాన
దుగ్ధపాథోధిల హారిణోద్భూతమైన
లలితసాహిత్య సౌహిత్యలక్ష్మి నొసగి
సరససద్గుణ నికురుంబ శారదాంబ.

తెలుగుప్రజల్ ధరిత్రి రవి తేజము వెల్గిననాళ్ళ సంపదల్
కలిగినవారునై సుఖముగా వసియించెడివారునై మహా
త్ములుస్తుతియించువారునయి పొందుదురమ్మ స్వతంత్రతన్ భవ
ద్బలముననంచు దీవనల పల్కుచు లేచె సువర్ణ తేజుడై.

విజయనగరాంధ్రలోక మావేశ కవిత
కన్న కానుపు ముత్యాల కాంతులందు
తెలుగుభాషా సరస్వతి విలుచుకొనియె
పైడిటంకాల కట్టులతోడి నగలు.

# రాజ్యప్రదానము

[శ్రీ కృష్ణదేవరాయలు దక్షిణదేశదిగ్విజయయాత్రాసన్నాహములో వున్నాడు. అదివరకే చోళుడు, పాండ్యులు, యుద్ధాలు చేస్తున్నారు. చోళులది తంజావూరు; పాండ్యులు అయిదుగురు, అన్నదమ్ములు; ఏకోదరులు కారు; తల్లులు ముగ్గురు, ఒకకులమునకు చెందినవారు. పాండ్యజ్యేష్ఠునిది మధుర. అది రాజధాని. కొంతకాలము అన్నదమ్ములు ఒకటిగానే యుద్ధము చేశారు. కాని చోళరాజువల్ల కులమునకు ఎక్కువ తక్కువ అనే ద్వేషాలు ఏర్పడినవి. ఇది సందుచేసుకొని చోళరాజు పాడ్యసోదరులను నల్గురిని ఖైదుపట్టుకున్నాడు మొదటి పాండ్యుడు మాత్రము కృష్ణరాయలను శరణుచొచ్చినాడు. రారాజు తన సేనాని నాగమనీని చోళునిపైకిపంపినాడు. నాగమనీడు చోళుని జయించి పాండ్యులను మరల ఖైదుచేసి చోళ పాండ్య రాజ్యములనుఆక్రమించితానేరాజనిప్రకటించికృష్ణరాయలపై తిరుగుబాటు చేశాడు. రాయలు ఆగ్రహించి అతనిపైకి తగినవానిని పంపవలె ననుకుంటున్నాడు. వీరమనీడు నాగమనీనికొడుకు. తండ్రిచేసినపని తనకు, రాజుకు, కులమునకు, దేశమునకు అపకీర్తి అనుకున్నాడు. రాజాజ్ఞ పొంది తండ్రిమీదికి వెళ్ళి, గెల్చి, ఖైదుచేసి పాండ్యులను, చోళుని వెంటపెట్టుకొని రాయలకు అప్పగించినాడు. రాయలు వీరమనీని మెచ్చి తనకృతజ్ఞతకు తార్కాణముగా నాగమనీని క్షమించి తంజావూరునందు వీరమనేని రాజుగా ప్రతిష్ఠించి పాండ్యులను అతనికి సామంతరాజులుగా చేశాడు. అప్పటినుంచి తంజావూరులో తెలుగునాటి ప్రభుత్వము అరంభము అంటారు. ఇది అనుశ్రుతముగా వచ్చే కథ.]

పాండవు లేవురుఁ మరల పాండ్యులుగా జనియించినట్లు రా
ణ్మండల మెంచెనో దిగులునన్ కనుమూయుడు చోళరాడ్ధను
ష్పాండితి తత్సహోదర నిబంధనకై పరిపూర్ణ సిద్ధితో
నుండెను మబ్బుగ్రమ్మాసిన మయూరముసందడిపొల్చి నుల్లుతోన్.

* * *

తెలుగుపతి కృష్ణరాయల కొలువుముందు
దిగ్విజయభేరి దెసలు శబ్దించె, వైరి
కుంతములు వైరికాంతల కుంతలములు
కృత్తములుగా గుణించి పొంగిరట ప్రజలు.

వీరనృసింహకృష్ణ పృథివీపతి వేల్చిన హోమధూమ దు
ర్వారత మిస్రిపుంజము పరంతపమై ద్రవిడావనీ సభా
గారములందు మబ్బులను గ్రమ్మను వైదికకర్మ లౌకిక
ప్రేరణమయ్యె మంత్రవిధులేగద నిత్యము వృద్ధిమూలముల్.

శారదాగమంబు రాయల
హరిహస్తి భాగమంబు నైక్యముగా, ది
క్పరిపాల సతులు తమపయి
నరుడెత్తినభీతి మోమునన్ తోచె ననన్

పాండిమంబున తొల్లింటివసలు డింది
అంచరెక్కలు చాటుగ నణగినారు
మామహారాజు బాహాసి మలసిక్రొన్న
ధళధళలలోన చూపులు దాచినారు.

* * *

చోళులు పాండ్యులున్ ప్రళయసూచి పరస్పరబద్ధ మత్సర
జ్వాలలు గ్రక్కుచున్, సరభసంబున పోరుచునుండియున్, జయ
శ్రీ లభియింపమిన్ విసుగుచెందరు దక్షిణదేశ మల్లక
ల్లోలములో స్పృశియించుటకు రోసిన దన్నమునీళ్ళు వేళకున్.

* * *

అంతవర కొక్కమాటపై నరుల నడుము
పాండ్యులు కులీనతకు వేరుపడిరి చోళ
రాజు తలయూచి నగె మధురాపతియగు
మొదటిపాండ్యుడు రారాజు పదముబట్టె.

అభయమిడ వేసినాడు రాయలును దీని
దక్షిణాపథ దిగ్జయ తాండవమున
కాది శుభసూచనంబుగా నలరి కొలువు
మానుటకు ముందు నాగమనీని తోడ.

“అన్నలు దమ్ములుఁ పగతులై ఒకచోళుని ఛేదసాధనల్
పన్నిన మాయలోనఁబడి పాడయి తంజపురంబు ఖైదులో
నన్నము నీరు ముట్టక యహర్నిశముఁ మము నెంచి ‘ఆతఁడా
పన్నుడు మమ్ము నోముగలవా’డని ఆశల నూరిపోవుటల్.

విన్నాము పాండ్యరాజును
గన్నా మత డభయమన్న గైకొన్నాముఁ
మున్నే తలచిన దిగ్జయ
సన్నాహమునందె దీనిసమయము నమరెఁ.

నాగమనాయఁడా! సమరనాట్యము సల్పుము చోళరాజ భూ
భాగమునందు తద్గుణ విభంగమునందును, పాండ్య సోదరో
ద్యోగమునందుకూడిక, మృదుత్వము, గూర్పుము భీతిమాకు న
భ్యాగతుడైన యీతనినృపత్వము నిల్పుము, గొల్పుమాశలఁ.

* * *

తొలి జయభేరిని నీవే
పలికింపుము తంజనగర పరిసరములలో
తెలుగుసిరి విలసదాస్పద
జలజంబుల నాటవోయి శాశ్వతరీతిఁ.

మధురలో పాండ్యరాజు సేమముగ నిల్చు
కట్టుదిట్టంబు లొనరింప గలవు నీవె
మాయనుజ్ఞలు మాటలుమాత్ర మంతె
సర్వ మెఱుగుదు మాకు ప్రశస్తి తెమ్ము''

అని రేడు పల్కుట నాలించి పొంగి
మిన్నంటి తనపేరుమీద రారాజు
నిల్చుచున్నాడనే నిరసంపు చాయ
తా నెఱుంగకయె పై తవిలి క్రీడింప.

కేల్మోడ్చి ''దేవర, కృతకృత్యుడైతి
కాదనువాడనే? కంపింపచేతు
చోళభూపతి మీకు జోహారుసేయు
సెలవీయు''డనిపోయె సేనాధిపుండు.

* * *

చోళు డడంగె పాండ్యు లొకచోన నిబద్ధులు; తంజపట్టణ శ్రీలకు పాండ్యరాజ్యము భరించుటకుఁ దగువాడు తానె కా బోలును; స్వార్థముఁ విడిచిపుచ్చగలేక మహీశవాంఛచే కాలము దాపురించిన మొగంబున నీలిమజిమ్మ కళ్ళలో.

గర్వమును నహంకారము కదలబార,
"తాను గెల్చిన రాజ్యము గాన తాన
భూధవుడుగా ప్రవర్తింపబోలు" ననుచు
ఆంధ్ర సమ్రాట్టునకు జాబు పంపినాడు.

తిరుగుబాటును చేయించి సేనచేత
రాజభక్తి కళంకము రాజినాడు
పాడయిన చోళపాండ్య భూభాగములను
జయవిధానము తనపేర సాటినాడు.

* * *

కృష్ణరాయల మోము కెంజాయ మొలిచి
అతికోపవృత్త తామ్రాక్షుడైనాడు
కోపమెన్నడు రాని గుణరత్న జలధి
నడిరేయివలె శబ్దనష్టమై కొలువు.

మనుజులే లేనట్లు మాటుమణంగ
సభ్యులు జీవచ్ఛవంబుల ట్లొకట
కొయ్యబారినవారు, కొనకన్నులందు
ప్రాణాలతో నల్లబడి పోయినారు.

మంత్రి తిమ్మరుసయ్యమాత్ర మారేని
ప్రక్కను కేల నొకపత్రిక పూని
నిశ్శ్వాసమూదుచు నిల్చియున్నాడు
దీర్ఘచింతామగ్న ధీశక్తియుతుడు.

వీరమనీడ! నీపిత లభించిన చోళులరాజ్య మేలగా
నేరుచునంట, తా గెలువనేరిచినాడట, కాన రాజ్యముఁ
గోరుట మాయనుజ్ఞ గొనకుండనె భావ్యమటంచు నెంచగా
నేరిచెనంట, జాబులును నేరిచెనంట తెగించి పంపగఁ.

తన బాహాబలదారితారిరమ సొంతంబంట మాయాజ్ఞతో
పనిలేదంట, సమస్తసేనలకు మాపైభక్తి లేదంట, మే
మును తా నెట్టులో అట్టులేయగుట, మాపోష్యంబులో లేదుచో
ళునిరాజ్యంబిక మిాదనంట, కనవచ్చుఁ జాబునీవే యిటఁ.

అని పల్కు రాయల ఆంతర్య మంత
గ్రహియించినట్లుగా కనుసన్న చేసి
"అప్పాజీ" జాబు తా నందిచ్చినాడు
నిలువునీరైన వీరమనేని కపుడు.

నేత్రములు లేఖమిాదనే నిలిపినాడు
కాని చూపు పాత్రలోనె విలీనమయ్యె
తండ్రి-రాజు-సేవాధర్మతత్పరతయు,
హృదయమును ముట్టి మంటల నెగయుచుండె.

అంతలో రాజు సభ కలయంగ చూచి
"ఆ నృపద్రోహిశిరమైన, అతనినైన,
బహుమతిగ మాకు నీగలవా డొకండు
కొలువులో నున్న యీకత్తిగొను నతండు."

అని మహావేశమున మాటలాడినాడు
కత్తి ఝళిపించి చూపించి కన్నుగొనల
నిప్పురంగుల వెలిగించి నిల్చినాడు
జీవములు లేని కొలువు శ్వాసించె నపుడు.

దొరకడకు నెవడు చనునో చూతు మనువారు
ఒకరి మొగమును నొకరు చూచుకొనువారు
పౌరుషములోన మరగింప, బయటపడగ
సాహసింపనివారును సభికు లెల్ల

వీరమనీడు జాబు నటు వీచి, మహోద్భుత శాంతలోచనాం
భోరుహముల్ జ్వలింప, నృపమూర్తికి నంజలిబద్ధుడై అసిన్
కోరెను "కృష్ణభూవిభునకున్ రిపుడై మన తెల్గునాటికిన్
దూరగుడైన నాదు పిత దూరగుడే సుమి నాకు" నంచునున్.

"ఇత డీపనికి చాలునేమో" యనే ధృతి
చూపట్టు నప్పాజి చూపులందు
"తండ్రి యంత యొనర్చె తనయువం" తను శంక
చూపట్టు మొరగుల చూపులందు.

"దేశభక్తుల లోటు తెల్గు దేశంబున
చూపట్ట" దను రాజు చూపులందు
"నిజమైన భృత్యుడు నృపమాళి" కను మెప్పు
చూపట్టు తజ్ఞుల చూపులందు

పరిపరివిధంబు సభలోని భావగణము
చూపును చీల్చుకొనుచు చొచ్చుకొనిపోయె
మానమున రాజు వీరమనేనిచేత
కత్తినిడె సభ్యులకును రక్తములు పొంగ

* * * * *

తెలుగు సామ్రాజ్య వైజయంతికలు నిల్పి
ద్రవిడ రాడ్దుర్గములమీద తాండవించె
నను యశస్సును పొందించి ఆంధ్రభువిని
భూతలస్వర్గ మనిపింప బోవునట్టి.

ఆంధ్రరాయలకును ద్రోహ మాచరించి
కులము బలమును గుణమును కోలుపోయె
నా జనకుడన్న యాపకీర్తి నాశనంబు
గాని నాడేల వీరమనేని బ్రతుకు."

అని రాజిచ్చిన కత్తి కేలగొని నేత్రాంతంబులం దద్దికొం
చునుసభ్యుల్ జయనాదముల్సలుపుకొంచున్ గొల్వుచాలించివెం
టను రానించుక దవ్వు నాతడు దిగంతంబుల్ నివాళింప వె
ళ్ళెను సేనాసముదంచితుండగుచు తండ్రిన్ పట్టి బంధింపగన్.

బభ్రువాహను డయ్యపై నెత్తి గెల్చుట
యాగాశ్వమునకు పోరాడుకొనుట
అర్జునుం డిందుపై నడరి గెల్చుట తండ్రి
సుతుని పరీక్షలో చూడ జనుట

ప్రహ్లాదు డయ్యెపై పగబూని గెల్చుట
భక్తి మెచ్చిన విష్ణు పాలుగొనట
అల మరుత్తుడు తండ్రి నాగి గెల్చుట దీక్ష
విడలేక నాగుల వ్రేల్ప జనుట
తండ్రికొడుకులు పోరు యుద్ధములలోన
మునుపు దేశముపై రాజమూర్తిపైన
భక్తికల దొక్కటేని కన్పడదు నేడు
తెల్గుచారిత్రమున కట్టిదియును కలదు.

నాగమనీడు పట్టుబడినాడొక ఘోరమహాపరాధ శి
క్షాగతి నంది నల్గురు మొగంబున తిట్టుచునుండ సిగ్గుతో
మూగను బోలి జీవముల బొందియు చచ్చినవాడు దుఃఖ దు
ర్యోగములోన డీల్పడి వయోధికుడయ్యె కృశించుచుండెడిన్.

జనకుని కష్టపున్ దశ విషాదము రేగిన చిత్తవృత్తి మూ
ర్ఛను కొలుపంగ నాతని ప్రసంగము నేస్తులతోడ తెచ్చు వాం
ఛను విడనాడి డాసి కనుసాహసమున్ బొనరింపలేక ఖై
దును తనవెంటబెట్టుకొని తోడ్కొనిపోయెను రేనియొద్దకున్.

* * *

అది మహాసభ ద్రవిడరాజ్యాధికార
హారణమును ద్రోహబుద్ధిసంహారణ మొకట
కృష్ణదేవమహారాయకీర్తిభేరి
మొరయు టొకట వీరమునేనిబిడదు లొకట.

"జయ మహారాజ, నీవిజయశంఖము మ్రోగిన దాంధ్రజాతి ది
గ్జయమ్మును పొంది శాశ్వతయశస్సును గన్నది చోళపాండ్యరా
డ్జయమున లొంగి దక్షిణము సర్వము మిమ్ముల చక్రవర్తిగా
నయమున గోరుకొన్నది వినమ్రుడ స్వామికి భక్తియుక్తుడన్.

తండ్రిని పరాభవించిన తనయుడన్న
దుర్యశముతోడ బ్రతుకుట దుర్లభంబు
నాదు సేవకవిధి తీర్చినాడ దేశ
సేవయున్ చేసినాడ నాచేతకొలది.

అరుగో పాండ్యసహోదరుల్ భవదనుజ్ఞాపేక్షనై రిక్ష్యభా
సురదృష్టిప్రతిబద్ధమాలికలతో జోహారు లర్పించుచుం
డిరిదే యీతడె చోళరా, జతడె తండ్రి! యంచు నే పిల్వ నే
మిరపుత్రా యనిచీరునాగురుడుసుమ్మీ" యంచు నేత్రాంతముల్.

సలసల వేడినెత్తురులు చారలుగట్టిన నీటిబొట్లు బు
గ్గలపయి రాలుచుండగ నఖంబుల మీటుచుక్రిందుచూచుచున్
తల పయికెత్తకే పలికి స్తబ్ధుడపోలె నిలంబడెన్ సభా
స్థలియు కరంగి బాష్పముల జార్చె నదెచ్చటిసానుభూతియో?

పైకి గంభీరమై పరగును కడలి
లోలోన మరగి నురుంగులుకట్టు
అతడు రాజాధిరాజైన కావచ్చు
నను డతండును గుండె నరునిదే కాదె.

కాని గంభీరుండు కపిలినిం బోలి
వీరమనే డన్న వృత్తాంత మంత
విన్నాడు ఊహించుకొన్నాడుగూడ
పార్థివుం డంతట పలికినా డిట్లు.

"మేము స్వయంబుగా వెడలమే యనుకించ తొలంగ దిగ్జయ
శ్రీమము కూర్చినావు పిత చేసినతప్పు తొలంగ భీమసం
గ్రామము చేసినావు రిపుఖడ్గములన్ విదళించి ముఖ్యులన్
క్షేమముగా సమక్షమున చేరిచినావు నుతింప శక్యమే.

నీ దేశభక్తికి, నీ శౌర్యమునకు
నీ స్వామిభక్తికి, నీ వినమ్రతకు,
నే కాదు కవులు వర్ణింతురు నిన్ను
ఏ రాజ్యమునకునై, యింతలు చేసె.

నాగమనాయ డానందంబుతోడ
నాచోళరాజ్యంబు నఖిలాధికార
ములను మదాజ్ఞచే పొంది పాలింపు
తెలుగురాజులపేరు దిద్దింపు మచట.

నాగమనీడ! నీ కొడుకు నాటిన దిగ్జయలాభవృద్ధి సం
యోగశుభాంకురంబున వయోధికునిన్ నిను శిక్షసేయ చే
తోగతి రాదు నీ కొడుకుతో సుఖియింపుము పుత్రవైభవా
భోగములోననే మరచిపొమ్మిక పూర్వపు నీదువర్తనన్.

పాండ్య లేవు రంతర్ద్వేషభావములను
చీలిపోయిన రాజ్యము చేకదీసి
మధుర నే రాజధానిగా ననుచుకొనుచు
వీరమనృపాల, సామంతవిభుల తీర్చి.

సుఖముగా నుండ్రుగావుత చోళరాజు
ధన్వి, శౌర్యయుతుండు, ముదంబుతోడ
ఆంధ్రసేనాధిపతిగ మే మాచరించు
ఉత్తరదిగంతజయమునం దుండుగాక."

అని మహారాజు సింహాసనంబందు
కూర్చుండె "అప్పాజీ" గొంతెత్తి సభకు
"తంజాపురీరాజ్య దానోత్సవంబు
జరుగు నాయత్తమై చనుదేరు" డనుచు
ఆహ్వాన మిచ్చినా డానంద మొకటె
నాటిసభాస్థలి నాట్యం బొనర్చె.

* * *

ఆదినము తంజపట్టణం బన్నియెడల
కళలు పెంపొందనట్టి ముఖంబు లేదు
లలితరాగాభిషిక్తవిలాసలక్ష్ము
లాశ్రయింపనియట్టి గృహంబు లేదు.

"అతడు మహోదాత అడుగకయే యిచ్చు
విద్యానగర కృష్ణవిభు డటమ్మ?
రాజ్యకై కొడుకు పరాభవించినతండ్రి
నాగమనాయు సేనాని అతడ?
ఆ యేనుగంబారియుం దున్న యువకుడా
మన కింక రాజుగా మాన్యు డగును?
అతడె తిమ్మరుసయ్య అప్పాజి బాబంట
తెలుగువారలు కొల్చు దేవగురుడు?
మన మొనర్చిన పూజల మహిమ గాక
ఈ యపూర్వోత్సవానంద మేమిట నగు"
ననుచు సౌధగవాక్షాంత రాంతరముల
నిలిచి పలికెను ద్రావిడీనిచయ మెల్ల.

అది రాజ్యదానముకై నిర్మితంబైన
దివ్యమంటప మందు దివిజులట్లు
పాండ్యసోదరులును, పండితుల్, కవులును,
సామంతులును, సర్వసైన్యపతులు,
చోళుడు, తిమ్మరుసును, తక్కు పెద్దలు,
కొలువు తీరచి తెల్గుకుంభినీశు
నైపు చూచుచునున్న వారు వీరవసీడు
దీక్షామహోవస్త్ర తేజములను

వెలుగుచున్నాడు సభ్యుల కలకలములు
మిన్నుముట్టెను రాజసమీపమునకు
ఘనకిరీటము నొక్కటి కరమునందు
పూని చిరునవ్వ హీరమనేనితలకు.

భూసురాశీర్వాద పూర్వకంబుగ వేద
ఘోషలు దిక్కుల కొనలుసాగ
పుత్రాత్ప రాజయపూతుడౌ నాగన్న
కన్నుల హర్షాశ్రుకణము మూగ
కావ్యనిర్మాణ సంకల్ప సత్కవిపాళి
కల్పన కొకదివ్య కథయుగాగ
చారిత్రమందు విశ్వాసాత్మకుండైన
రాజభక్తుండని వ్రాసుకొనగ
ఆ కిరీటము తగిలించి ఆంధ్రరాజు
"తంజనగర మహారాజ్య దానమునకు
ఈత డర్హుండటంచు మే మెంచినాము
దాన మిచ్చినాము మీకు సంతసము గల్గ."

అని జయశబ్దముల్ దెసల నల్లుకొనంగ వచించినాడు పెద్దన గళమెత్తి ఆశుకవితా మధువాగ్ఝరి నించి నవ్యరాజ్యనియతుడైన వీరుని ప్రశంస యొనర్చెను నాటిమాట నేడును కనవచ్చు తంజపురిలోని సరస్వతిమంటప ప్రభ.

# తల్లికోట యుద్ధము

అది మహాకృష్ణవేణీ తటాంతరంబు
నిఖిల భువనావృతాంధ్రావనీ యశస్సు
పూర్ణరూపంబు గన్నట్టి పుణ్యభూమి
ఆంధ్రుల స్వతంత్రలక్ష్మి విహారసదన
మాహవాగ్నుల భరియింపనగు తలంబు.

తురకల సైన్యముల్ విజయదుందుభులన్ పలికించుచుండె ఆం
ధ్రరమ నశించు సూచనములన్ పరికించిరి జోస్యులెల్ల సం
గరమున తెల్గుకత్తుల ధగద్ధగ లంతమునొంద, నాడు గె
ల్పు రణమునందు ముష్కరవిరోధి యదృష్టము తల్లికోటలోన్.

ఇదివరకు రామరాజు శిలాంకుశమున
నమ్రులు, నిబద్ధసత్త్వులైనారు గ్రహము
లడ్డుతిరిగెను సుల్తాను లైదుగురును
త్యాజితాన్యోన్య రోషమత్సరులు నేడు.

ఆనాడే ద్విగుణీకృతంబులట, ఆంధ్రాంతఃపుర స్త్రీజన
ధ్యానంబుల్, పరిపంథి వీరవర ఢంకారావముల్, బహ్మనీ
భూనాథైక మతాగ్ని దీప్తులును, శంభుస్వామివై రాజ్య దీ
క్షానాట్యంబులు, తెల్గుభూములను జ్యేష్ఠాదేవి సంచారముల్.

అగును తెలుంగురాజ నివహంబుల మారణయాగవహ్ని పన్నగములు శాత్రవాళి ఒకనాఁ డొకతక్షకమూర్తి డాగినాఁ డగుపడకుండఁ, నాఁడు ప్రళయంబును లేదు, భయంబు లేదు పో జగము వడంకె తక్షకవిషంబులు రేగు నవాబు కూటమిన్.

అది ఐకమత్య సాధ్యంబైనదే గెల్పు
ఒప్పుకోరా! నిజ మున్నమాట
అది రామరాడ్దుర్దయాభి వర్ధిత మగ్ని
అననిచో అభిమాన మన్నమాట
అది మతావేశమం దంకురించిన వాంఛ
లేకున్న చరిత మే లేనిమాట
అది పురాతనముగా నవతరించిన యీర్ష్య
కాదందురా చేత కాని మాట
ఇవి భ్రమలెయైన, పాదుషా లేవు గాకట
గూడు టదియేల? తెల్గుశక్తులకు జాలి
తూలు టేల? కుటిలోనర్చుజోలి యేల?
పూత మదియేల తురకలు పొందుజయము?

ఉర మెదురొడ్డి ముందునకు నూపిన బాహుల నట్టెనిల్పు పోటరివలె తెల్గుసైన్యము హుటాహుటి తీర్చెను మూడు బారులన్ తురకలు నట్టులే సలుపు తొందరనుండిరి మూల సైన్యమై తురగబలంబు నిల్పినది దూరముగా నిరువాగులందునన్.

ఆపదాత్యశ్వ సైనికాభ్యంతరమున,
నిజకిరీటచ్యుతులు రేవి నెరప, రామ
రాజు బంగారుగద్దెపై రణమునందె
కొలువు కుదిరె మాయాంధుల్రిల కొంప కాల్చ.

కృష్ణవేణీ తరంగిణీ స్తబ్ధమైపోయి
కదలమానిన జాడ గాంచలేదు
ఎపు డెరుంగని యంకుశపు పోటునకు నొచ్చి
వెనుకాడి గజరాజు వెంటరాదు
ఖతనుద్రొక్కుచు పంచకళ్యాణి గుఱ్ఱము
సకిలించి మోర నెత్తి కనలేదు
సమదశాత్రవ కంఠసవన కర్తృత్వము
భరియించు అసి చేత ఒట్టలేదు
శకునములో, విధివశంబున సలిపినట్టి
తప్పిదంబులో, తెలియ దింతయునుగూడ
రామరాయలు, నైజ పరాక్రమంబు
ముసలి మేధస్సులోపల ముడుతలుపడ.

కలనది, రక్తముల్ ఝుగులు కట్టెడిచోటు, పసిండిగద్దె ప్ర
క్కల మణిరాసులన్ పొదివి కట్టినపంచుల నిల్పి గెల్చువా
రల కవి పంచియిచ్చుటకు రాయలు కౌతుకముప్పతిల్ల సే
నల గనుచుండె యుద్ధకరణంబున కువ్విళులూరు ధీరులన్.

కలబడె సైన్యముల్ తెగినకంఠము లంబరమందు బంతుల
ట్టులు నటించుచుండెను కఠోరములై కకుభావృతంబులై
ప్రళయసముద్రఘోషణముభాతి ధ్వనించె శతఘ్నికల్ మహా
నల మొకమంచుముద్దగ కనంబడె సైనికపాళి కచ్చటన్.

బాకుల పోటులో నినగభస్తిమహోజ్జ్వలచండతాప బా
ధాకలనంబు మ్లేచ్ఛభరితంబయిపోయెను చంద్రవంకలో
శీకరముల్ సుధాజలనిషేచనముల్ క్షతగాత్రవీర ర
క్షాకరణం బొనర్చుటకు చాలవు తత్ క్షణమందదేలనో.

తెలుగుపదాతి సైన్యములు దిద్దిన మధ్యమపంక్తి శత్రుసే
నల నశుమున్ హరించెను వనస్థలి రేగిన కారుచిచ్చు మం
టలవలె పార్శ్వపంక్తుల నడంచెను ఆంధ్రులపార్శ్వసైన్యముల్
కలను సమాప్తమైనటులగాంచెను, పొంగెను రామరాయలున్.

పొంగులో రాసిపోసిన పూర్ణనిధుల,
చిమ్మ మొదలిడె సంగ్రామ సీమయందె
భటుల గెల్పును మెచ్చిన పారితోషి
కముల, సైన్యము వానికై కలగిపోయె.

తురకపదాతు లోడుట, నిధుల్ విరజిమ్ముట, తెల్గుసైనికో
త్కర మతిలుబ్ధమై ధనరతంబయి యుండుటగాంచి, శత్రువుల్
తురగబలంబు నొక్కపరి దూకగజేసిరి కాలమూర్తికిం
కరులటు చెక్కుచుండ్రి తురకల్ చలదాంధ్రపదాతివర్గమున్.

కలగినసైన్యముల్ విలయకాలసమాప్తవిభిన్న మేఘసం
కులములు, రిక్తముల్ విజయకుంఠితముల్, బహుమానవాంఛలో
కలుషితముల్, రిపుప్రకరకార్యసమీక్షణశక్తముల్, నిబం
ధలవపిహీనముల్, రిపువిదారణ కర్మము లంతకంతకున్.

ఈగల్లంతున కేమికారణమొ యూహింపఁగలే కాంధ్రదు
ర్భాగప్రోద్బల హేతుభూతము, రణప్రాధాన్య ఘోటీదళ
త్యాగంబున్ లపియించె సైన్యపతి సాహాయ్యంబు నమ్ముయ్యె సే
నాగర్వంబున శత్రువుల్ పెరిగిరున్నట్లుండి దుస్సాధ్యులై.

ఎనుబదియేండ్లవృద్ధు, డపినేనియు దాల్పని గర్వి, ఆహవం
బునకాలువున్నసాహసుడు, పూజ్యుడుపూర్వము, అంత్యవర్తనం
బున మతిలేనివాడయి, విమూఢుడునై, సతతంబు గెల్పెన
స్మిృనస్థిరచిత్తుడిప్పుడును విగ్రహియించె స్వకీయదోషమున్.

ఆరిపోవు దీపము గప్పుమనిన రీతి
గద్దెపైనుండి దగ్గరగా నిలచిన
అశ్వమునకయి లంఘించు నంతలోన
శిరము త్రెంచిరి తెగియించి తురకబంట్లు.

తనశిరంబు భూమిని వరించెడు నంతటిలోన తత్ ధ్వజం
బూనినబంటు కృత్తశిరముల్ పడిపోయెను హాహాహారవ
ధ్వానములో లయించిన దయత్నముగా మహాంధ్రరాజ్యస
న్మానము మానముల్ కథలుమాత్రము నిల్చిన వల్లిబల్లిగన్.

# ఆనెగొందె కాపు

రామరాజు తల్లికోట యుద్ధానికి వెళ్ళేముందు తిరుమలరాయుడిని అనెగొందె సంరక్షణకు ఆపి కాపలాగా వుంచి వెళ్లినాడు. తల్లికోటలో రాజు మృతి విని తిరుమలరాయుడు పారిపోయినాడు. ఇతను పారిపోక నిల్చినట్లయితే ఆంధ్రసామ్రాజ్యం శాశ్వతము. ఆ అదృష్టం మనకు లేదు. అందుకనే తిరుమలరాజు కీబుద్ధి పుట్టినది.

చుట్టుఁ గొండలు కాచు, నీబలము కాచుఁ దీని, దోశ్శక్తి చూ
పెట్టఁ వచ్చును శత్రువుల్ గదియ, రేపే మేము కృష్ణానదీ
ఘట్టంబందుఁ తల్లికోటకడ సంగ్రామ ప్రయత్నంబులన్
నెట్టఁ జూతుము దుర్గరక్షణకు నిన్నే నిల్పి సేనాపతీ!

అనికాదా వచియించె భూమిపతి సైన్యం బంత నీచేతి కి
చ్చెను కాదా నిను పెద్దచేసి తరివచ్చెఁ బారిపోబోకు నిం
దను పొందఁ వలదయ్య తెల్గుభువి రక్తంబందు వ్రాయింతె మ్లే
చ్ఛుని దౌర్జన్యము నీదుపందతనముఁ శుద్ధాంధ్రచారిత్రముఁ.

తిరుమలరాయుఁడా తెలుగు ధిక్కృతి నిర్భరసాగ్రహమ్ము భో
గరతులనుం దోకొక్కకలగా నగుపింపఁ జేయనెంచి యీ
పరువులు వెట్టుచుంటివి త్రిపఁ విడి నిఁ స్మరియించి నిత్యము
స్మరించుచునేడ్తు రాష్ట్రులు సుషుప్తులయుందును తిట్టిపోయుచుఁ.

సకల వరూధినీపతివి శాత్రవమర్దన కాలమందు నీ
వికలతఁ జూపుచో కడమవీరులు గ్రామణి పారెనంచు ని
ల్చి కలను మానుకొందురు వశీకృతులౌదురు మ్లేచ్ఛరాజు సై
నికులకు నేటినుండియె గుణింతురు తెల్గు పరాక్రమ చ్యుతిఁ.

పరుగిడి పోదువేల పొరబాటున చూచిన శత్రుసేన భీ
కరమయితోచెనా నిలచి ఖడ్గము త్రిప్పుము చాలు పోదులే
నరుగదు రాంధ్రఖడ్గ చలనంబులలో లయరుద్రతాండవ
స్ఫురణమునిల్పునోయియిటుచూడుముభగ్నమొనర్పకాశలన్.

తెలుగువిభుండు నీవయి గదించిన నమ్మక మంత దుమ్ముగా
దులిపినవేల శాత్రవవిధుంతుదు డల్లదె యానెగొంద త్రో
వల గ్రసియించుచుండె విడవచ్చునె కావును తీయరాని దా
స్థల మొకటే అదే నగరిసంధి రిపుల్ దుముకంగ త్రోవయా.

తల్లికోటలో చచ్చె భూధవు డటంచు
వినినమాత్రనె శత్రుల గనినతోనె
పిరికితనమేల నీసేన బిలుకుమార్చు
గొందెలో మ్లేచ్ఛవీరులు ఘోషవెట్ట.

వేయికి చాలుపో తెలుగువీరుడొకం డిది కొండగొందె పెన్
లోద్యమ మహాహవంబున వరూధిని నిల్వగ వీలుకల్గ దీ
చాయల గొందెలో పడిన శత్రుల వేటల గొట్టవచ్చు బ్ర
హ్మాయువు తెల్గురాజ్య నిలయంబునకౌ తలపోసి చూడుమా!

రాజ్యరక్షణ కాదు; సంగ్రామమందు
కలబడుటకాదు; గొందెను కాచుకొనుట
యింతమాత్రము చేయ లేవేని మొదట
రేనితో నేల చెప్పగా లేవశక్తి.

ద్రోణులు లేరు భీష్ములునుతోఁచరుమ్లేచ్ఛులయందుమత్స్యరా
ట్సూనుని పోలికన్ తలంచుచున్ పరుగెత్తెదొ పేడివాఁడు రా
బూనడు నిన్ మరల్చుటకు పోయిన వాదినముల్ పరాత్పరా
ధీనములౌచు పౌరుషము దేపన నేఁడు జగత్ప్రసిద్ధికిన్.

అరువదివేలు కాల్బలమునందలి మ్లేచ్ఛభటుల్ కృతఘ్నులై
తిరిగిరి శత్రుపక్షము కధీనముగా నని వారి మీరు తి
ట్టిరిగద నాఁడు ఇప్పుడు పతింతె పలాయనమంత్ర మీవు నం
గర మొనరింపకే భటులు చావక యే క్షతమైన లేక యే.

నిలువు మొక శాశ్వతంబు పునీతమైన
మూర్తిగా తెల్గునాటి సంకీర్తనముల
పేరు నిలబెట్టుకొందువు పృథివినేత
చచ్చినను గెల్చితన్న యశస్సుతోడ.

శాపంబుచేత నాశనమైన దనరోయి
అటువంటిశక్తి నేఁడరుదుగాన
దైవానుకూల వర్తన విరోధంబుగా
తలపోయ రదినేఁడు తగదుగాన
గ్రహచారవశము సంగతి నమ్మజాలరు
కలికాలమందు రిక్తమదిగాన
కర్మమహత్తు వక్రతగా తలంపరు
రాజ్యాల కేకర్మ రాదుగాన

తురకబంటులు తిరిగిపో దూరిబోరు
రామరాయలతప్పు నేరంబు గాదు
విజయనగర వినాశనవిధికి నీవె
హేతువనునింద చిరము వహింతు వయ్య.

రిపుల పదాతి సైన్యము హరించెను అశ్వికవర్గ మొక్కటె
యిపుడిట వచ్చుచున్నదది యెక్కువసంఖ్యయు లేదు ఆనగొం
దె పడినచో తెగుఁ తెలుగుదేవుల కుత్తుక లాడువారి మా
నపుపస దూలుపాడగు ననంతమహాంధ్రపురీజయోన్నతుల్.

రెండువందల గజముల కొండగొందె
విపులసామ్రాజ్య చక్రము విరిగిపడును
ఒక పిరికిపంద చేతలో నొరగిపోవు
బహుళమహదాంధ్రజన వైభవముల రథము.

నీమూలంబున బానిసత్వములు రాణించుఁ మతావేశ దీ
ఘామార్గంబులుకంటకావృతములై సాంకర్యముల్ హెచ్చి కాం
తామాలిన్యము లంటి తెల్గుమహి నిత్యం బెండలో గ్రాగి దు
ర్ధామంబైన నిరాగికూటమయి పోదా బిచ్చపుంజోలులఁ.

గౌతమీగర్భ పంకం బెండబెట్టిన
చాళుక్య శౌర్య వర్చస్సు వెలుగు
శ్రీకాకుళపు దిబ్బ చెక్కిచూచిన ఆంధ్ర
విష్ణు తేజము శౌర్యవిధుల దెలుపు

పల్నాటిగుట్టల పగిలించి వెదకిన
బాలచంద్రుని శక్తి బాహిరిల్లు
ఓరుగల్లున రాళ్ళ నూడబీకిన కాక
తీయప్రతాపు పొందికను నేర్పు
ననుచు తొల్లింటి రాజులగుణము లెంచు
ప్రజల కింకొక్క పాడైనపట్టణంబు
చూపఁగలదిదె శ్రీకృష్ణ భూపశౌర్య
మునకు సాక్షిగ చారిత్రమున లిఖింప.

ఎటనున్న తురకలొక్కటియన్న గుణపాఠ
మును నేర్పగోరి సేనను త్యజించె
తానెంత గొప్పతంత్రజ్ఞుడైనను గర్వ
మమితమై చెడెను యుద్ధమున చచ్చె
అన్యోన్యకలహంబు లపకార మొనరించు
ననుచు ఏకీభావమున జయించె
అంతస్సపరియత్నమహాంద్రమైన గెల్వగవచ్చు
పురుషయత్నంబని బుద్ధిగరపె
తురకసైన్యము తెల్గుభూవరుడు పంచ
బహ్మనీరాజ్యవర్గము పందయైన
తిరుమలార్యుడు నని నిన్ను తిట్టిపోసి
తలచుకొందురు ఘోషిల్లి తెలుగువారు.

# పశ్చాత్తాపము

(కృష్ణరాయల కొడుకును తిమ్మరుసు చంపినట్లు, అందుచేత రాయలు తిమ్మరుసును గుడ్లు తీయించి చెరసాలలో పెట్టి తిండి నీరీయక చంపినట్లు, తరువాత రాజుకొడుకును తిమ్మరుసుపై గిట్టని కొందరు కుట్రదారులు చంపిరని తెలిసినట్లు, తన తప్పునకై రాజు పశ్చాత్తాపపడి మనో వ్యాధితో మరణించినట్లు అనుశ్రుతముగా వచ్చేకథనుంచి ఇది—)

“అతని కేమివచ్చినది అంతయు తీరిన వెన్క రాజ్యముం
జేకొనుటన్న ఆశ? మతిచెడ్డది పో! యువరాజు చావగా
నే తనకబ్బునా పదవి? నేటికి పాపము పండిపోయె న
య్యా! తనవంటివాని కిదియా తగుబుద్ధి? వినాశకాలమే.

దాపురమయ్యె కానియెడ తండ్రిగ తన్ను భజించి నమ్మ భూ
మీపతి కిట్లొనర్చునె? శమించునె? రంపపుకోత వ్రోని సం
తాపము పుత్రనష్ట జనితం బని తోచినరీతి పల్కువా
రై, నలుగుంపులై, జనము న్యాయసభాంగణపార్శ్వవర్తులై.

తిమ్మరుసయ్య నేరమున తీర్పును చెప్పుట చూడవచ్చి మా
ర్గమ్మును కట్టి నిల్చి రినరశ్మికి మేనుడుకెత్తిపోవు ఖే
దమ్మును లక్ష్యపెట్టక పదమ్ములు మాడుటకోర్చి కొల్వు మా
త్రమ్మది చూడబోదు తనధర్మమునందె నిబద్ధబుద్ధియై.

* * *

తన యోచనామగ్నతను చూపు మౌనము
పరరాజు హృదినాటు బాకుపోటు
తన హర్ష వివశత్వమున చూపు చిరునవ్వు
తెనుగురాజు కిరీటమునకు వన్నె
తన సంశయమ్ము రీతినిచూపు తలయూపు
తత్కాల జయవిరుద్ధమ్ము ఫలము
తన నిరుత్తరభావమున చూపుమాంద్యము
అవసరానవసర మరయు చర్చ
తన మహామూర్తి తెల్పు మేధావిశేష
పరిణతి శ్రీని పండినపంటగాగ
వెలుగు సచివుడు మును తన కొలువుముందు
రాజ శిశుహత్యకై యపరాధి నేడు.

న్యాయము మూర్తిమంతమయినట్టులపోల్చెడి ప్రాడ్వివాకు లం
తాయిరుపక్కలన్ తగువిధంబున కూరుచునుండి రాజధర్మచే
తోయుతుడా మహాత్ములను "తోచిన న్యాయము వెల్లడింపుడ
య్యా"యనినాడు వారలొకరై యొకరై యిటుపల్కినారునున్.

"తిమ్మరుసు హత్యచేసినదే నిజమ్మ
టంచు సాక్షులు మమ్ము నమ్మించినారు
రాజ శిశుహత్య క్షమియించరాని నేర
మందు కగుశిక్ష బలవంతమైన చావు.

కరపదయుగ్మముల్ కలిపినట్టి కనుల్ పెరికించి తింగ నీ
రెరుగని చావు శిక్షగ వహించుటకుం తగినట్టిదాని తి
మ్మరు సొనరించినాడు. దయమాలినవా డయినాడు. తొంటిబు
ద్ధిరమ నశించిపోయిన మతిభ్రమణం బిది కృష్ణరాణ్మణీ!"

* * *

తెలుగురాజదె శిక్ష విధించినాడు
తిమ్మరుసు మోము రాజుకై త్రిప్పలేదు
భటులు దోషిని వెంటనే పట్టి రాజు
అనుమతిని నిర్వహింపగ నరిగినారు.

"ఒక్కమాటుగ తల నూడగొట్టిన పోద
బలవన్మృతికి ఏల పాలుచేయ?
ఎంత చేసినదేమి యీ రాచవారికి
తుదకిట్టి దురవస్థతోడిచావె?
అతడొనర్చిన మహత్తరసేవలో నెంచి
క్షమియించు బుద్ధిలేదేమి తనకు?
తనకు రాజ్యంబేమి తగులబడ్డది? అంత
అతనిచేతనె దక్కినట్టిది గద?
కావలయునన్న రాజ్యమునకై నిసుంగు
ప్రాణములు తీయగానేల? పార్థివునకె
నీళ్ళు తోడడా?" యంచు ననేకగతుల
భూపుని కృతఘ్నతకు మంత్రి పొందినట్టి

మహాదవస్థకు లోలోన మరగిపోయి
ఒకరనినమాటగూడ వేరొకళ్ళరనక
పోయినారు ప్రజల్ క్రోధపూరితాత్ము
లంతలోన కృపాపూరితాత్ములు నయి.

*   *   *

పెంచితి. పెద్దచేసితి. అభీప్సితసిద్ధికి జీవవాయు ల
ర్పించితి మొన్నదాఁకపుడు పెద్దతనంబున లేనిపోని క
ల్పించినవాడవై పరిభవించి కనుల్ దులిపించె భూపుడీ
వంచన నీపరీక్ష? తగవా? పగవాడవ? శ్రీవధూధవా!

ఆంధ్రసమ్రాట్టు నన్నయ్య యనిననాడు
నీరూపులోన వర్ణించుకొంటి
ఆంధ్రకుమారిపు లవఘళించిననాడు
నీశంఖరవము ధ్వనించుచుంటి
ఆంధ్ర సత్కవిబృంద మగ్గించి పొగడిన
నీపొగడ్తలరీతి నేర్చుకొంటి
ఆంధ్ర మహాజను లతడె తిమ్మరు సన
నీవంక చూపుల నిలుపుకొంటి
అడుగడుగునందు నీయాశ లల్లుకొంటి
నైన పూర్వార్జితంబె నన్ననుసరించె
నీమహాలీలలో మాయ నేర్వలేని
బుద్ధిహీనుడనై దేవ, పొగులుచుంటి.

కూటికి నీటికిఁ వదలుకొంటి ఋణంబు. కనుల్ కృపాణ దు
ష్పాటికముల్. మనస్సు వివశం బొక చేయుని నేరపుఁ విధిఁ
మాటలు తొట్రిలుఁ తలపుమాత్రము నీపయి లగ్నమైన దీ
పాటికినైన ప్రాణములు బాపుము గోపకులాంగనాస్మరా!

ఆపదనాడె చూపులకు నందును దేవుడు. సౌఖ్య మందుచో
తోప డటంచు వెక్కసముతో యమలోకమహానలార్చులఁ
తాపితు చేయుచుంటివి వృథా. ఇక రోజో మర్గాండొగాని అ
బ్బా పడువాడగా నిహాముపై నిముసంబును బాధ మాపతీ.

తిమ్మరుసు నింతభక్తుడా తెలుగురాజు
నానవెట్టంగలట్టి మేధానిధాన
మంత్రియే యనుకొంటివో? అటులకాదు
నిన్నులోగొన్న బాహ్యసంపన్ను డీతడు.

లేనికిలేదుపో దయ! భరించుట నీకును కష్టమైనగా
నీ; నను దోషిగా జనము నిందయొనర్చని రీతిచేయు మం
తే నిను వేడుకొందును. విధిఁ తలకిందొనరించ లేవు నీ
వైనను.మంచిచెడ్డలు స్వయంకృతముల్ అనుభూతిముక్తముల్.

నామరణాంతమందున కనంబడు సత్యము, రాజు స్వీయ శం
కామలినుండు భూప్రజ విచారజితుల్ తమ త ప్పెరింగి నీ
తో మొరవెట్టుకొందు రని తోచెడినప్పుడు చెప్పవయ్య "చిం
తామృతులార, తిమ్మరుసు ధన్యుడు శాశ్వత జీవితాత్ముడున్.

అని మహామంత్రి తిమ్మరుసయ్య ఖైదు
కటకటాలకు చేతులు కలియబట్టి
మొండివారిన దేహమునుండి వెలికి
ప్రాణములుపోని దురవస్థ పరితపించి
నాల్గురోజులు చెరలో ననాథవ్రాలె
చితికి కృశియించి మూల్గి త్యజియించె తనువు.

* * *

కన్నులు లొట్టలై జలము కార్చు మొగంబున క్షీరనిర్మలం
బు న్నవమై కపోలముల ముంచు దరస్మితమూర్తియొందుభూ
భృన్నయనాగ్రభాగము చరించుచు క్షేమమా నీకునీ ప్రజల్
తిన్నగనుందురా? సరిగ దిద్దుదువా నృపనీతి ధర్మముల్?

మునుపటిరీతిగా దెసలమ్రోయుదువా జయశ్రీ? కానుకల్
కొనియెదవా? సమస్తమనుకొని విధంబున సత్కరించుటల్
కనియెదవా? రిపుప్రకరకంఠ విదారణ హేతిసంహతి
స్వనితముగా తెలుంగుధరశాసనమున్ పొనరింతువా ప్రభూ?

వీరనృసింహరాయ లనిపించిన "అయ్యపదంబు" నేటి కె
వ్వారికి చెందుచున్న దనువారల కేమని చెప్పె దీవు? తత్
ప్రేరణలేని రాజ్యపదవీపరివృత్త సుఖావబోధ సం
జ్ఞారమణీయతాగుణ విచారణ లేరికి తెల్పుదో ప్రభూ?

రాయచూరున మ్లేచ్ఛరాజు కంపించిన
గతికి కారకు తెల్పగలవె యిపుడు?
గజపతి కత్తిపై కాలు ఘట్టించిన
యుక్తి కారకు డెవం డూహసేయు?
మాకొండవీటి నల్లాడించి పిడిచిన
తరి దారిజూపు బోధకుని తలతె?
బహిమ్మనీ మ్లేచ్ఛసంపదల విద్యాపురి
రాసులపేర్చు హర్తకు డెవండు?
సామదాన క్రియాభేద చండతా సు
ధీవిశేషణ చతురుం దిమ్మరుసును
కొడుకున్ చంపె ననుమిష గుడ్లుతీసి
చంపగల్గితివా? తొంటిజాడ మరచి.

ఈరక్తపుంబొట్టు నెవరు పెంచిరటన్న
"అప్పాజి" యనురోజు లరసికొనుము
చనిపోవుతండ్రి యెవ్వని కప్పగించె నాన్
"అప్పాజి" కనుమాట లరసికొనుము
ఆమహాసామ్రాజ్య మంత నీకెల్ప నాన్
"అప్పాజి" శక్తియుం టరసికొనుము
ఆమహారాణి పెండ్లాడిన దెట్లన
"అప్పాజి" యుక్తియుం టరసికొనుము
రాత్రిపగ లనకుండ నీరాణివాస

సౌధముల నాకు కేల్మోడ్చి స్వాగతంబు
లిచ్చి "మామయ్య వచ్చె వాయించవచ్చు
వీణ"నని సంతసమున దేవేరులకును
ఆజ్ఞయిడు రోజు లొక్కమా రరసికొనుము."

అనిపృచ్ఛించుచు వెంటనంటుచున్నపాంతర్యంబుమండించుచున్ పనియొక్కండును తోచనీనిగతిగా బాధించుచుఁ, రాజు ప్రక్కను, ముందుఁ, వెనుకఁ, అహర్నిశము ఫక్కారించి తర్జించుచుఁ కునభవ్యాప్తముగా కనంబడుచు, గగ్గోలించి రాపాడుచుఁ.

ఒక మహాభూతమై రాజు నొరగఁజేసి
చివికి, జీర్ణించి, శల్యమై చివర కతఁడు
మంచమును పట్టె మనసులో మరఁగుచున్న
వ్యాధి కెవ్వండు మందు నీయంగలండు ?

*                    *                    *

పాత్రతర్భానుసరించి మాలికల పై పైదాల్చి కాలంబు మిథ్యాంతంత్రాంకము, నాఁడు పాల్చినది. విద్యారణ్య పౌరశ్రుతిఁ ద్యోతంబైనది కుట్ర, రాజశిశు హత్యోద్యోగ పారీణ చింతాతూర్యంబులు మ్రోగి, మేలుకొనిరంతఁ విన్నరారాజునున్.

ముకుళితమైన కన్నుఁగవముందర నాడుచునున్న మూర్తివై
పుకు తలత్రిప్పి అశ్రుకణముల్ దిగజార్చుచుచూచి "తండ్రిమ్రొ
క్కుకొనెద. నఁక్షమింపుమిక కోపముమానుము. దోషమున్నవా
రికి తగుశిక్ష నీవె పొనరించితి వాత్మను చీల్చినావు పో.

కొడుకును చంపినా వనెడి కోపమునన్ వివరించలేక దుం
దుడుకున "తిండి నీరముల దూరము చేసి కనుల్ పెకల్చి చం
పు డ'ని విధించినాను సుమి. భూపుని గొప్పతనంబుచూప; ఇ
ప్పుడు నను చంపుచుంటివి. ప్రబుద్ధుడవే! చనిపోయి మంత్రివే!

అన్నము నీరు లేక కనుమైనను విచ్చక నిన్నుబోలె నీ
పిన్నటనుండి సూనువలె పెంచిన రాజు గతించుచుండెనో
యన్న త్వదీయశిక్షయె స్వయంధృతమైనది నాకు గూడ నే
కన్నులు గల్గివిచ్చుటకు గాంచను తావకమూర్తిముందుగన్.

బాకీచెల్లిన దీ మహాకథను చెప్పంజాలువా రెవ్వరున్
నాకే తప్పును కట్టిపెట్టరు. సమానంబైన శిక్షాగతిన్
నీకున్ నాకును చావు సంఘటిలె. కానీ! తెల్గుసామ్రాట్టు మే
ధాకౌశల్యము శాశ్వతంబగునుగాదా? తిమ్మరాయాగ్రణీ.

అని భావించుచు నేత్రయుగ్మకము సాయంసంధ్య కాలాబ్జరా
గిణిపై రేకుల మూతమూగుట ప్రసంగించెన్. దివాంతంబుతో
డను, రాజన్యుని ప్రాణవాయువులతోడన్ తిమ్మరాణ్మూర్తి పో
యిన దాంధ్రావనికంటినీ రిగిరిపోయిం దంతరాగ్నిచ్ఛటన్.

# శ్రీకృష్ణదేవరాయలు

[కృష్ణరాయని ఆముక్తమాల్యద చదువగా కలిగిన ఆవేశమే
యీ పద్యముల కాధారము]

ఆకడ రాజరాజు మొదలాంధ్రసరస్వతి నిష్టదేవతా
స్వీకృతిలో యజించి మురిపించి భజించెను, అంతగాంత రా
ర్చాకలనంబులోపల విశాంపతు లెందరొ శీర్షమొగ్గి నా
రీకడ నీవు నిల్చి వెలయించితి వంత్యసమర్చనావిధుల్.

అతఁడొక్క కవివర్యు నాదరించెన కాని
కవియన్న పేరు తా గాంచలేదు
అతఁడొక్క కృతి నంది యచ్చెనెగాని
కత్తాలకృతుల గుత్తిగానలేదు
అతఁడొక్క భాషనే అరయగల్గెనెగాని
దేశభాషల లెస్స తెలియలేదు
అతఁడొక్కపై నడయాడ జూచెనుగాని
అష్టదిగ్గజయాన మరయలేదు
యిన నాతఁడె పూర్వుఁడై యొఱుకతన
న్న లోపించినను తానె హెచ్చినాఁడు
న్నికల్గియు చివరవాఁడైన నీవు
త్రోసాటికైనావు ఆంధ్రరాజ.

నీ "యాముక్తదమాల్య" వాసనలు వాణీకుంభ వక్షోజనా
ట్యాయత్త బగువీణాతంత్రిపయి బాహాటించె మాధుర్యముల్
స్వాయంభూ ప్రతిపన్నసృష్టి కవి జీవజ్ఞానవిద్యాగుణ
ప్రాయప్రౌఢిమలంచు తజ్జ్ఞు లిట చెప్పంజొచ్చి రెల్లప్పుడున్.

గండపెండెరములు కవుల కీవచ్చును
కవి హృదయము పింపగలడె రాజు
ఏనుగంబారీల నెక్కించవచ్చును
కవి మనస్సున కెక్కగలడె రాజు
కృతు లెన్నియైన పేరిచి పుచ్చుకోవచ్చు
కవితారసము పీల్చగలడె రాజు
పొగడింతలకు వేలు పొందగావచ్చును
కవి యూహ లందుకోగలడె రాజు
అది మహాయుగ సారస్వతాత్మ పండి
రాజుగా తెల్గు గ్రుడ్డి యరణ్యములను
పరువమును కాంతి వీగని పారిజాత
పుష్పమయి నిల్చినది జ్ఞాన పూజకొరకు.

పద్దెము పద్దె మొక్కమశి పట్టినట్లు పైడిముద్ద యీ
విద్దె నెటుల్ గ్రహించితివొ వేయికి నొక్కడు గూడ నీవలెన్
దిద్దగ లేడు కావ్యకళ తీర్చినముత్తెపు పేర్లుగా కథల్
సుద్దులు వర్ణనల్ మతపుసొంపులు నీతులు గ్రువ్వినావు పో.

కథ నడపించు తీవి, మహాఖండనముల జరిగించుధాటి, భూ
మిధవనయు ప్రసక్తిని గమించెడిచాతురి, కాలవర్ణనా
వధులను దాటునేర్పు, కనువారికి నీ "కవితాపితామహుం"
బుధి ఒక నీటిబుగ్గ అయిపోవద? త్వత్కృత వస్తుసృష్టిలోన్.

అహహ నా లేతతనంబు, మార్దవము, చిత్తాకర్షణాధార భూ
తవరిష్ఠాద్భుతగోస్తనీఫలరస ద్రావంబు నీపల్కులన్
తవులన్ లేదనుమాట సత్యమె భవద్ధాటీని రాఘూటపా
టవ సామ్యంబగు ప్రాశిమం బమరఘంటాటంకృతందున్నదే?

తొలి జన్మంబుల నీవై
సలిపిన సాహిత్యపూజ సార్థకమయి మా
తెలుగున "ఆముక్తముగా"
ఫలియించిన యల్ల కవులపై పైమెరుపై.

# నతి

ఓంకారస్వర లీనమై నిగమనాదోపాసనాధీనమై
కైంకర్య ప్రతిపాద్యమై భువనరక్షాదక్షమై తాండవా
హంకార స్థిరచంద్రమశ్శకలశైత్య ప్రాప్తశాంతత్వమై
శంకాసంకులమైన నీయునికి ఆశాసిద్ధి కల్పించుతఁ.

తన సిగకన్నమంటలకు దగ్ధుడు. -కాని- ప్రియా విలాపమా
ర్గణ పరిలబ్ధనైజకరుణామృతవృష్టి, పునఃప్రభూతజీ
వను డశరీరు డాతని జపంబున కంతమునందు లోగి పో
యిన ధృతిమూర్తి మమ్ముఁ భరియించుత కష్టసుఖంబులందునున్

తన వేణుస్వన మోహితల్ మగలఁబందాల్ త్రెంచి జాబిల్లివె
ల్గున పాదంబులజాడలారయుచు మ్రొక్కుల్ వెట్టుచున్ రాత్రు లె
ల్లను బృందావనవీథులఁ తిరుగుచుండఁ యామున శ్రీతనుఁ
తను కుంజంబుల దాచిపెట్టుకొను ధూర్తత్వంబు శంసించెదఁ.